# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జన శ్రేయస్సే మా బాధ్యత



విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01  సంచిక : 336,  ఎడిటర్: మార్పు సాయి కుమార్  పేజిలు : 08,  వెల రూ. 5రూ/  బుధవారం -09 - ఏప్రిల్ - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## గిన్నిస్ రికార్డుకెక్కిన చిట్టి ఎలుక..
## ఇంతకీ అది ఏం పనిచేసి రికార్డు నెలకొల్పిందో తెలుసా..?



- బాంబుల నుంచి ఓ దేశాన్నే కాపాడి గిన్నిస్ రికార్డు సృష్టించిన ఎలుక
- కంబోడియాకు చెందిన ఎలుక రోనిన్‌కు ల్యాండ్‌మైన్‌లు, బాంబులు గుర్తించడం పని
- ఈ మైన్-డిటెక్టింగ్ ఎలుక 100కి పైగా ల్యాండ్‌మైన్‌లు, 15 బాంబులను గుర్తించిన వైనం
- తమను పేలుడు పదార్థాల నుంచి కాపాడుతున్న రోనిన్‌ను హీరోగా కీర్తిస్తున్న దేశ ప్రజలు

న్యూఢిల్లీ : బాంబుల నుంచి ఓ దేశాన్నే కాపాడి ఎలుక గిన్నిస్ రికార్డు సృష్టించింది. కంబోడియాకు చెందిన ఎలుక రోనిన్‌కు ల్యాండ్‌మైన్‌లు, బాంబులు గుర్తించడం పని. మిగతా..2లో

## విదేశీ విద్యార్థుల ఓపీటీ రద్దుకు ట్రంప్ సర్కార్ కొత్త బిల్లు!



న్యూఢిల్లీ : అమెరికాలో అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అక్రమ వలసలను తరిమేసేందుకు తీవ్ర ప్రయత్నాలుచేస్తున్న డొనాల్డ్ ట్రంప్.. ఇప్పుడు విదేశీ విద్యార్థుల టార్గెట్ గా పలు నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే విదేశీ విద్యార్థుల వీసాలు, గ్రీన్ కార్డుల జారీని కఠిన తరం చేసిన ట్రంప్.. తాజాగా మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. దీంతో గ్రాడ్యుయేషన్ తర్వాత అమెరికాలోనే ఉంటూ ఉద్యోగాలు వెతుక్కునే వారికి షాక్ తగలబోతోంది.

**విదేశీ విద్యార్థుల్ని బలవంతంగా వెనక్కి**

అమెరికాలో విదేశీ విద్యార్థులు గ్రాడ్యుయేషన్ కోర్సులు పూర్తి చేసిన తర్వాత ఐచ్ఛిక ప్రాక్టికల్ ట్రైనింగ్ (ఓపీటీ ) కార్యక్రమాన్ని ఎంచుకునే అవకాశం ఉంది. మిగతా..2లో

## తెలుగు రాష్ట్రాల్లో ఆ ఘనత సాధించింది టీడీపీ, బీఆర్ఎస్ పార్టీలే: కేటీఆర్



- తెలుగు రాష్ట్రాల్లో టీడీపీ, బీఆర్ఎస్ లు మాత్రమే 25 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్నాయన్న కేటీఆర్
- అందుకే బీఆర్ఎస్ సిల్వర్ జుబ్లీ వేడుకలు నిర్వహించుకుంటున్నామని వెల్లడి
- కేసీఆర్ ను కేసుల్లో ఇరికించడం గురించే రేవంత్ ఆలోచిస్తున్నారని మండిపాటు

2లో

# ఆ ఇద్దరి వల్లే టీ.కేబినెట్ విస్తరణకు బ్రేక్!

**ఈ నెలలో విస్తరణ చేపట్టాలి**

**అధిష్టానం కూడా గ్రీన్ సిగ్నల్**

- తొలివారం గడిచినా మంత్రివర్గం విస్తరణ ముహూర్తం మాత్రం ఖరారు కాలేదు
- ప్రభుత్వం కొలువుదీరిన 15 నెలలకు మంత్రి పదవులు భర్తీ చేస్తారని ప్రచారం
- మంత్రివర్గంలో మొత్తం 18 మందికి అవకాశం ఉండగా, ప్రస్తుతం సీఎంతో కలిపి 12 మంది
- మంత్రివర్గంలో ఆరు ఖాళీలు ఉండగా, ఈ సారికి నాలుగు భర్తీ చేయాలని భావించారు
- అయితే వివిధ కారణాలతో నెల రోజులు కాస్త అనేక వాయిదాలు పడుతూ 15 నెలలు గడిచింది



హైదరాబాద్ : ఈ నెల తొలివారంలో జరుగుతుందని అనుకున్న తెలంగాణ కేబినెట్ విస్తరణకు బ్రేక్ పడింది. తొలివారం గడిచినా మంత్రివర్గం విస్తరణ ముహూర్తం మాత్రం ఖరారు కాలేదు. ఇప్పట్లో మంత్రివర్గాన్ని విస్తరించే సూచనలు కనిపించడం లేదంటున్నారు. ప్రభుత్వం కొలువుదీరిన 15 నెలలకు మంత్రి పదవులు భర్తీ చేస్తారని ప్రచారం జరిగింది.

స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తుండటం, మంత్రివర్గంలో పలు జిల్లాలు, కులాలు, మతాల వారికి ప్రాతనిధ్యం లేకపోవడంతో ఎట్టిపరిస్థితుల్లో ఈ నెలలో విస్తరణ చేపట్టాలని కాంగ్రెస్ అధిష్టానం భావించింది. గత నెలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు ఇతర సీనియర్లను ఢిల్లీకి పిలిపించి చర్చలు జరిపింది. ఈ క్రమంలో ఏప్రిల్ 2న మంత్రి వర్గ విస్తరణకు ముహూర్తం ఫిక్స్ అయిందని ప్రచారం జరిగింది. ఆ ముహూర్తం మీరిపోయింది కానీ, మంత్రివర్గ విస్తరణ మాత్రం ఊసులేకపోయింది.

## వాలంటీర్ వ్యవస్థ కొనసాగింపుపై డిప్యూటీ సీఎం సంచలన వ్యాఖ్యలు



- వాలంటీర్ వ్యవస్థకు సంబంధించి ప్రభుత్వం వద్ద ఒక్క డాక్యుమెంట్ కూడా లేదన్న పవన్
- రాష్ట్రంలో వాలంటీర్ వ్యవస్థ ఉన్నట్టు అధికారికంగా ఆధారాలు లేవని వ్యాఖ్య
- జీతాలు ఎలా ఇచ్చారో కూడా తెలియడం లేదన్న పవన్

## చెప్పుకోవడానికి ఏమీ లేని వారు కాంగ్రెస్ పై దుష్ప్రచారం.. బీజేపీపై ఖర్గే సెటైర్



న్యూఢిల్లీ : : గుజరాత్ అహ్మదాబాద్ వేదికగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ఇవాళ జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం ముగిసింది.

## పవన్ కుమారుడికి ప్రమాదం.. స్పందించిన వైఎస్ జగన్



అమరావతి : : ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ అగ్ని ప్రమాదంలో గాయపడ్డాడు. అయితే ఈ ప్రమాద సంఘటనలో పవన్ కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ గాయపడిన సంఘటనపై... తాజాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మిగతా..2లో

## రిజిస్ట్రేషన్లపై గుడ్‌న్యూస్ చెప్పిన తెలంగాణ మంత్రి పొంగులేటి

**గంటల తరబడి నిరీక్షించే పనిలేకుండా కేవలం 10 నుంచి 15 నిమిషాలలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ**

హైదరాబాద్ : తెలంగాణ వ్యాప్తంగా ప్రజలకు సమర్థవంతంగా సులువుగా, వేగవంతంగా, పారదర్శకంగా, అవినీతి రహితంగా మరింత మెరుగైన సేవలను అందిం చేందుకు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను ఆధునీకరిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌ౦సంబ౦ధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందు లో భాగంగానే డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం గంటల తరబడి నిరీక్షించే పనిలేకుండా కేవలం 10 నుంచి 15 నిమిషాలలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకురాబోతున్నామని మంగళ వారం విడుదల చేసిన మిగతా..2లో



## మమతా సర్కారుకు ఊరట..
## టీచర్ల పోస్టులపై సీబీఐ విచారణ అవసరం లేదన్న 'సుప్రీం'..!

న్యూఢిల్లీ : మమతా బెనర్జీ నేతృత్వంలోని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో స్వల్ప ఊరటనిచ్చింది. ఉపాధ్యాయ నియామక కుంభకోణం కేసులో సీబీఐ దర్యాప్తు కోసం హైకోర్టు ఆదేశాలు ఇచ్చిన కొన్నింటిని సుప్రీంకోర్టు పక్కన పెట్టింది. అదనపు టీచర్ పోస్టుల సృష్టి కోసం బెంగాల్ కేబినెట్ తీసుకున్న నిర్ణయంలో సీబీఐ దర్యాప్తు అవసరం లేదని పేర్కొంది. నిపుణుల కమిటీతో చర్చలు జరిపిన తర్వాత విద్యాశాఖ అదనపు పోస్టులను సృష్టించిందని.. ఇందుకు గవర్నర్ ఆమోదం లభించిందని పేర్కొంది. అప్పుడు




ఇందులో న్యాయపరమైన జోక్యం అవసరం లేదని సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం అభిప్రాయపడింది. 25,753 మంది ఉపాధ్యాయులు, ఉద్యోగుల నియామకానికి మిగతా..2లో

## రొయ్యల ధం తగ్గించొద్దన్న సీఎం చంద్రబాబు, ఆక్వా ఎగుమతులపై సమీక్ష

అమరావతి : : అమెరికా సుంకాలతో తీవ్రంగా నష్టపోతున్న ఏపీ ఆక్వా రంగ సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సమస్యకు పరిష్కారం చూపేందుకు భాగస్వాములతో కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రొయ్యల చెరువులకు ఫ్రెష్ వాటర్ ఇచ్చేందుకు అంగీకారం తెలిపారు.అమెరికా సుంకాల కారణంగా నష్టపోతున్న ఆక్వారంగాన్ని ఆదుకునే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం సచివాలయంలో సమీక్ష చేశారు. రాష్ట్ర జీడీపీలో మత్స్య రంగం కీలకమైన భూమిక పోషిస్తుందని... సుంకాల కారణంగా సంక్షోభం ముంగిట ఉన్న ఆక్వా రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వ పరంగా అన్ని చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి అన్నారు. మిగతా..2లో




# ఐకానిక్ భవనాల కోసం అమరావతి పునర్నిర్మాణం

**చంద్రబాబు తాజా ప్రతిపాదనకు మోదీ ఆమోదం - ముహూర్తం ఫిక్స్..!!**

- అమరావతి - పోలవరం కేంద్రం గా కేంద్రం - ఏపీ ప్రభుత్వం వరుస నిర్ణయాలు
- ప్రపంచ బ్యాంకు నుంచి అమరావతికి తొలి దశ నిధులు విడుదలయ్యాయి
- కూటమి ప్రభుత్వం కొత్త రాజధాని అమరావతి విషయంలో వ్యూహాత్మక నిర్ణయాలు అమలు చేస్తోంది
- ఇప్పటికే ఇదే అంశం పైన ఢిల్లీ పర్యటనలో చర్చించారు.
- అమరావతికి ప్రధాని అమరావతి పనుల రీ లాంఛ్ కోసం ప్రధాని మోదీని ఆహ్వానించాలని సీఎం చంద్రబాబు నిర్ణయం
- ఈ నెలలోనే 23 లేదా 24 తేదీల్లో ప్రధాని అమరావతికి వచ్చే అవకాశం ఉంది

2లో



అమరావతి : ఏపీలో కీలక సమీకరణాలు చోటు చేసుకుంటున్నాయి. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వ్యూహాత్మక నిర్ణయాలు అమలు చేస్తున్నారు. అమరావతి - పోలవరం కేంద్రం గా కేంద్రం - ఏపీ ప్రభుత్వం వరుస నిర్ణయాలు తీసుకుంటున్నాయి.

## ఎన్నికల వరకే రాజకీయాలు : కేంద్ర మంత్రి బండి



హైదరాబాద్ : : రాజకీయాలకు అతీతంగా కొడిమ్యాల మండలం సహా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేద్దామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. ఎన్నికల వరకే రాజకీయాలని, ఎన్నికల తర్వాత ప్రజల అభ్యున్నతే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

## ఏపీలో ఈ నెల 15 నుంచి వాట్సాప్ గవర్నెన్స్ పై అవగాహన కార్యక్రమం



- ఇంటింటికీ మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ పై అవగాహన కార్యక్రమం
- ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పించనున్న సచివాలయ సిబ్బంది

## గిన్నిస్ రికార్డుకెక్కిన చిట్టి ఎలుక..
## ఇంతకీ అది ఏం పనిచేసి రికార్డు నెలకొల్పిందో తెలుసా..?

మొదటి పేజి తరువాయి

దీంతో ఈ మైన్-డిటెక్టింగ్ ఎలుక 100కి పైగా ల్యాండ్‌మైన్‌లు, 15 బాంబులను గుర్తించింది. జంతువులకు శిక్షణ ఇచ్చే లాభాపేక్షలేని సంస్థ అపోపో ప్రకారం... ఆఫ్రికన్ దిగ్గజ పౌచ్డ్ ఎలుక అయిన రోనిన్ 2021 నుంచి ఇప్పటివరకూ ఇలా భారీ మొత్తంలో మైన్-డిటెక్టింగ్ తో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకుందని తెలిపింది. కంబోడియాలో ప్రజల భద్రతకు ఇది ఎంతో దోహదపడుతుందని గిన్నిస్ రికార్డ్స్ వారు రోనిన్ ను హైలైట్ చేశారు. ఇక తమను పేలుడు పదార్థాల నుంచి కాపాడుతున్న రోనిన్‌డుతున్నను ఆ దేశ ప్రజలు హీరోగా కీర్తిస్తున్నారు. రోనిన్‌కు ముందు అత్యధికంగా పేలుడు పదార్థాలను గుర్తించిన రికార్డు మగవా అనే మరో ఎలుక పేరిట ఉండేది. అది ఐదు సంవత్సరాలలో 71 ల్యాండ్‌మైన్‌లు, 38 బాంబులను గుర్తించింది. 2021లో మగవా పదవీ విరమణ చేసింది. మగవా అద్భుతమైన సేవకు %ూణూూ% జంతు స్వచ్ఛంద సంస్థ దానికి ధైర్య పతకాన్ని అందించింది. కానీ, దురదృష్టవశాత్తు 2022 జనవరిలో వృద్ధాప్యం కారణంగా మరణించింది. ఇప్పుడు రోనిన్ 100కి పైగా ల్యాండ్‌మైన్‌లను గుర్తించి మగవా రికార్డును బద్దలు కొట్టింది. అత్యధిక పేలుడు పదార్థాలను గుర్తించిన ఎలుకగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకుంది.

## విదేశీ విద్యార్థుల ఓపీటీ రద్దుకు ట్రంప్ సర్కార్ కొత్త బిల్లు!

మొదటి పేజి తరువాయి

దీన్ని రద్దు చేయాలని కోరుతూ కాంగ్రెస్‌లో ట్రంప్ సర్కార్ కొత్త బిల్లు ప్రవేశపెట్టింది. గ్రాడ్యుయేషన్ తర్వాత భారతీయులతో పాటు విదేశీ విద్యార్థుల్ని బలవంతంగా అక్కడి నుండి పంపేందుకు వీలుగా ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ఓపీటీ అనేది అంతర్జాతీయ విద్యార్థులు గ్రాడ్యుయేషన్ తర్వాత 12 నెలల వరకు అక్కడే ఉండి పని చేయడానికి అనుమతిస్తుంది.

వలసలపై కఠిన వైఖరి

గతంలోనూ ఓపీటీని రద్దు చేయడానికి డొనాల్డ్ ట్రంప్ తన మొదటి పదవీకాలంలో ప్రయత్నాలు చేశారు. ఇప్పుడు వలసలపై కఠిన వైఖరి అవలంబిస్తున్న నేపథ్యంలో మరోసారి ఓపీటీ రద్దు ప్రతిపాదన తెరపైకి వచ్చింది. దీంతో ఎఫ్1, ఎం1 వీసాదారుల్లో భయాలు మొదలయ్యాయి. వీరంతా ఇప్పుడు హెచ్-1బీ వీసాలతో చేసే ఉద్యోగ ఆఫర్‌ల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఓపెన్ డోర్స్ 2024 నివేదిక ప్రకారం 2023-24 విద్యా సంవత్సరంలో 3 లక్షల మందికి పైగా భారతీయ విద్యార్థులు అమెరికా విద్యాసంస్థల లో చేరారు.

ఇప్పుడు వీరంతా ఓపీటీ రద్దు చేస్తే ఇంటి బాట పట్టాల్సి ఉంటుంది. ఇప్పటికే అమెరికాలోని చాలా మంది భారతీయ విద్యార్థులు తిరిగి రానిస్తారో లేదో అన్న భయాలతో వేసవి సెలవుల ప్రయాణాలను రద్దు చేసుకుంటున్నారు.

## వాలంటీర్ వ్యవస్థ కొనసాగింపుపై డిప్యూటీ సీఎం సంచలన వ్యాఖ్యలు

అమరావతి : : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటనలో ఉన్నారు. ఈ పర్యటనలో భాగంగా 'అరకు సమీపంలోని కురిడి గ్రామాన్ని పవన్ కల్యాన్ సందర్శి ంచారు. అనం తరం అక్కడి ప్రజలతో మాట్లాడారు. అలాగే అక్కడే అధికారులతో పాటు ఏర్పాటు చేసిన రచ్చ బండ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ ఇతర అధికారులతో పాటు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. తాను ఇచ్చిన మాట ప్రకారం అరకులో అభివృద్ధి చేసి చూపిస్తానని మరోసారి హామీ ఇచ్చారు. అలాగే తన దత్తత గ్రామం కంటే ఎక్కువ పనులు కురిడిలో చేయి స్తున్నా నని.. ఇలాగే కొనసాగిస్తానని ప్రజలకు హామి ఇచ్చారు. ఈ క్రమంలో అక్కడే ఉన్న పలువురు వాల ంటీ ర్లు తమను తిరిగి విధుల్లోకి తీసుకోవడంపై ప్రశ్నించారు. కాగా వారి ప్రశ్నలపై పవన్ కల్యాణ్ స్పందిస్తూ.. ఎన్నికల సమయంలో, ఎన్నికల తర్వాత వాలంటీర్లను కొనసాగిస్తామని హామీ ఇచ్చాము. కానీ గత ప్రభుత్వంలో వాలం టీర్లు ప్రభుత్వానికి సంబంధం లేకుండా పని చేశారు. వాలంటీర్ వ్యవస్థకు సంబంధించిన ఏ డాక్యు మెం ట్, జీవో ప్రభుత్వం దగ్గర లేదని అన్నారు. రాష్ట్రంలో వాలంటీర్ వ్యవస్థ ఉన్నట్లు అధికారికంగా దాఖలాలే లేవని, ప్రభుత్వ ఉద్యోగం అని చెప్పి వాలంటీర్లను గత ప్రభుత్వంలో మభ్యపెట్టారని పవన్ కల్యాణ్ ఫైర్ అయ్యారు.

## చెప్పుకోవడానికి ఏమీ లేని వారు కాంగ్రెస్ పై దుష్ప్రచారం.. బీజేపీపై ఖర్గే సెటైర్

మొదటి పేజి తరువాయి

ఈ సమావేశంలో నేతలను ఉద్దేశించి పార్టీ చీఫ్ ఖర్గే ప్రసగించారు. ఈ సందర్భంగా బీజేపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రజాసమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే అధికార బీజేపీ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని ధ్వజమెత్తారు. మత మత విభజన సృష్టిస్తూ ప్రజాసమస్యల నుంచి దృష్టి మళ్ళిస్తున్నారన్నారు. అనేక మంది జాతీయ నాయకులకు సంబంధించి దేశంలో కుట్ర జరుగుతోందని జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ ఒకరినొకరు వ్యతిరేకించారని చూపించడానికి ప్రణాళికబద్ధంగా కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. నెహ్రూకు పటేల్ పట్ల అపారమైన గౌరవం ఉండేదని ఏదైనా సలహా తీసుకోవలసి వస్తే నెహ్రూ స్వయంగా పటేల్ ఇంటికి వెళ్ళేవారు. పటేల్ సౌలభ్యం కోసం సీడబ్ల్యూసీ సమావేశాలు ఆయన నివాసంలో జరిగేవని గుర్తు చేశారు. రేపు ఏఐసీసీ విస్తృత స్థాయి సమావేశం జరగనుంది.

ఆర్ఎస్ఎస్ పై..

140 సంవత్సరాలుగా దేశానికి సేవ చేసి పోరాడిన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేక వాతావరణం సృష్టిస్తున్నారని తమ విజయాలుగా చూపించడానికి ఏమీ లేని వ్యక్తులు స్వాతంత్ర్య పోరాటంలో ఎలాంటి పాత్ర లేనటువంటి వారు ఈ పని చేస్తున్నారని ఖర్గే ధ్వజమెత్తారు. పటేల్ ఆర్ఎస్ఎస్ కు వ్యతిరేకం అని ఆ సంస్థను ఆయన నిషేధించారని గుర్తు చేశారు. కానీ ఇవాళ ఆ సంస్థలోని వ్యక్తులు సర్దార్ పటేల్ వారసత్వాన్ని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్‌ను రాజ్యాంగ సభలో సభ్యుడిగా చేయడంలో గాంధీజీ, సర్దార్ పటేల్ ముఖ్యమైన పాత్ర పోషించారన్నారు. పార్లమెంటు ప్రాంగణంలో మహాత్మా గాంధీ, బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎత్తివేయడం ద్వారా ఆ మహనీయులను నరేంద్ర మోడీ ప్రభుత్వం అవమానించిందని ధ్వజమెత్తారు. అంబేద్కర్ నామజపం పేరుతో హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ పార్లమెంట్ లో అమిత్ షా బాబా సాహెబ్‌ను ఎగతాళి చేశారని కాంగ్రెస్ పార్టీకి రాజ్యాంగాన్ని ఎలా కాపాడుకోవాలో తెలుసన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో ఆ ఘనత సాధించింది టీడీపీ, బీఆర్ఎస్ పార్టీలే: కేటీఆర్

హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల్లో టీడీపీ తర్వాత అతి పెద్ద పార్టీ బీఆర్ఎస్ అని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో 25 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్నది టీడీపీ, బీఆర్ఎస్ లే అని చెప్పారు. అందుకే బీఆర్ఎస్ సిల్వర్ జుబ్లీ వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ సిల్వర్ జుబ్లీ వేడుకలు వరంగల్ లో జరగనున్నాయి. దీనికి సంబంధించిన ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడుతూ కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. వరంగల్ ఎల్కతుర్తిలో 1,200 ఎకరాల్లో పార్కింగ్ తో పాటు బహిరంగసభకు ఏర్పాట్లు జరుగుతున్నాయని కేటీఆర్ చెప్పారు. 3 వేల బస్సులు ఇవ్వాలని ఆర్టీసీని కోరామని... ఆర్టీసీ సూత్రప్రాయంగా అంగీకరించిందని తెలిపారు. బీఆర్ఎస్ చరిత్రలోనే ఈ సమావేశం అతిపెద్ద సమావేశం అవుతుందని చెప్పారు. బహిరంగ సభ తర్వాత కార్యకర్తలు, విద్యార్థుల సభ్యత్వాలను నమోదు చేస్తామని తెలిపారు. సభ్యత్వ నమోదు పూర్తిగా డిజిటల్ పద్ధతిలో జరుగుతుందని చెప్పారు. సభ్యత్వ నమోదు తర్వాత పార్టీ అధ్యక్ష ఎన్నిక ఉంటుందని తెలిపారు.రాష్ట్ర కమిటీలతో పాటు జిల్లా కమిటీలను వేసుకుంటామని... ఆ తర్వాత జిల్లాల వారీగా కార్యకర్తలకు శిక్షణ సమావేశాలు ఉంటాయని కేటీఆర్ చెప్పారు. 12 నెలల పాటు ప్రతి నెల ఒక్కొక్క కార్యక్రమం నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధంటు ప్ర చేస్తున్నామని తెలిపారు. బహిరంగసభకు ప్రభుత్వం అనుమతిని ఇవ్వకపోతే కోర్టు ద్వారా అనుమతిని పొందుతామని చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్ ను కేసుల్లో ఇరికించడం గురించే రేవంత్ రెడ్డి ఆలోచిస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. లగచర్లలో రైతులు నిరసన చేశారని, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో కూడా విద్యార్థులే ఉద్యమం చేశారని అన్నారు. విద్యార్థులపై కేసులు ఎత్తివేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పడాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు. హెచ్ సీయూ భూముల్లో 100 ఎకరాలను చదును చేయడం వల్ల జంతువులు రోడ్ల మీదకు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

## పవన్ కుమారుడికి ప్రమాదం.. స్పందించిన వైఎస్ జగన్

మొదటి పేజి తరువాయి

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి స్పందించారు. ఈ సంఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు జగన్. మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నట్లు.. సోషల్ మీడియా వేదికగా ట్వీట్ చేశారు వైయస్ జగన్మోహన్ రెడ్డి. ఈ అగ్ని ప్రమాదంలో పవన్ కళ్యాణ్ కుమారుడు గాయపడ్డాడని తెలిసి షాక్ అయినట్లు వివరించారు. ఈ క్లిష్ట పరిస్థితులలో ఆ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. పవన్ కళ్యాణ్ కొడుకు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు పోస్ట్ పెట్టారు జగన్ . ఇది ఇలా ఉండగా... సింగపూర్ లో పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ అగ్ని ప్రమాద సంఘటన తెలియగానే హుటాహుటిన బయలుదేరారు పవన్ కళ్యాణ్. మన్యం జిల్లా పర్యటనను ముగించుకొని.. సింగపూర్ వెళ్తున్నారు. ఇక ఈ ప్రమాదంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ చేతులు అలాగే కాళ్లకు తీవ్రమైన గాయాలు అయినట్లు చెబుతున్నారు. సింగపూర్ లోని ఓ ప్రముఖ ఆసుపత్రిలో శంకర్ కు చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం మార్క్ శంకర్ ఆరోగ్యం స్థిరంగానే ఉందని... ఆందోళన అవసరం లేదని తెలుస్తోంది.

# ఆ ఇద్దరి వల్లే టీ.కేబినెట్ విస్తరణకు బ్రేక్!

మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్ అధిష్టానం కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిందన్నారు. కొందరి పేర్లు ఖరారయ్యాయంటూ చెప్పారు. అయితే అలా జరిగిన ప్రచారమే విస్తరణకు బ్రేక్ వేసిందని తాజాగా చెబుతున్నారు. ముఖ్యంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వల్లే విస్తరణ ప్రక్రియ నిలిచిపోయిందని టాక్ వినిపిస్తోంది. / శ్రుతికి దారుణ అవమానం తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి సుమారు 15 నెలలు కావస్తోంది. మంత్రివర్గంలో మొత్తం 18 మందికి అవకాశం ఉండగా, ప్రస్తుతం సీఎంతో కలిపి 12 మంది ఉన్నారు. ఇంకా ఆరుగురికి మంత్రిగా చాన్స్ ఇవ్వొచ్చు. అయితే రకరకాల కారణాలతో ఈ ఆరు ఖాళీలను తొలుత పెండింగులో పెట్టారు. రేవంత్ ప్రమాణం చేసిన నెల రోజుల్లోనూ ఈ ఆరు ఖాళీలు భర్తీ చేస్తారని అప్పట్లో చెప్పారు. అయితే వివిధ కారణాలతో నెల రోజులు కాస్త అనేక వాయిదాలు పడుతూ 15 నెలలు గడిచింది. ఇప్పుడు కూడా అప్పుడు, ఇప్పుడు అంటున్నారే కానీ, ఎప్పుడో చెప్పడం లేదు. దీంతో మంత్రి పదవులను ఆశిస్తున్నవారు ఉసూరు మంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తుండటం, మంత్రివర్గంలో పలు జిల్లాలు, కులాలు, మతాల వారికి ప్రాతనిధ్యం లేకపోవడంతో ఎట్టిపరిస్థితుల్లో ఈ నెలలో విస్తరణ చేపట్టాలని కాంగ్రెస్ అధిష్టానం భావించింది. గత నెలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు ఇతర సీనియర్లను ఢిల్లీకి పిలిపించి చర్చలు జరిపింది. ఈ క్రమంలో ఏప్రిల్ 2న మంత్రి వర్గ విస్తరణకు ముహూర్తం ఫిక్స్ అయిందని ప్రచారం జరిగింది. ఆ ముహూర్తం మీరిపోయింది కానీ, మంత్రివర్గ విస్తరణ మాత్రం ఊసులేకపోయింది. దీనికి ప్రధాన కారణం కాబోయే మంత్రులు అంటూ కొందరి పేర్లు ప్రచారంలోకి రావడం, వారి పేర్లపై పార్టీలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం కావడమేనంటున్నారు. మంత్రివర్గంలో ఆరు ఖాళీలు ఉండగా, ఈ సారికి నాలుగు భర్తీ చేయాలని భావించారని అంటున్నారు. ఇందులో రెండు పదవులను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ కు ఇస్తున్నారంటూ ప్రచారం జరిగింది. అసెంబ్లీ బడ్జెట్



సమావేశాల సందర్భంగా ఆ ఇద్దరికి ఇతర శాసనసభ్యులు అభినందనలు చెప్పడంతో వారికి మంత్రి బెర్తులు ఖరారయ్యారని అంతా అనుకున్నారు. అయితే వీరి పేర్లపై పార్టీలో తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం కావడంతోనే విస్తరణకు ఫుల్ స్టాప్ పడిందని అంటున్నారు. ప్రధానంగా రాజగోపాల్ రెడ్డి సోదరుడు ఇప్పటికే మంత్రిగా ఉండటం, గడ్డం వివేక్ ఇంట్లో మూడు పదవులు ఉండటంతో అన్ని అవకాశాలు వారికే ఇస్తారా? అనే ప్రశ్న తలెత్తిందంటున్నారు. ఎన్నికలకు ముందు మంత్రి పదవిని ఇస్తామనే హామీతోనే ఆ ఇద్దరిని పార్టీలో చేర్చుకున్నప్పటికీ, ఇప్పుడు కేడర్ అడ్డం తిరగడంతో అధిష్టానం అడకత్తెరలో పడిపోతోందంటున్నారు. అంతేకాకుండా వీరికి పదవులిస్తే సామాజికంగానూ విమర్శలు తలెత్తే అవకాశం ఉందనే భయం పార్టీలో కనిపిస్తోందని చెబుతున్నారు. ప్రస్తుతం మంత్రివర్గంలో రెడ్డి సామాజికవర్గం వారు అధికంగానే ఉన్నారు. అంతేకాకుండా కొత్తగా మంత్రి అవకాశం ఇవ్వాల్సినవారిలోనూ కొందరు రెడ్డి నేతల పేర్లు వినిపిస్తున్నాయి. దీంతో ఈ సారికి రాజగోపాల్ రెడ్డిని పక్కనపెట్టాలని అధిష్టానానికి సూచనలు వస్తున్నాయంటున్నారు. అదేవిధంగా తెలంగాణలో మాదిగ సామాజికవర్గం ఎక్కువ. కానీ, మంత్రివర్గంలో మాల సామాజికవర్గం నేతలకే ప్రస్తుతం మంత్రి పదవులు ఉన్నాయి. కొత్తగా మళ్లీ మాల సామాజికవర్గానికి చెందిన వివేక్ కు పదవి ఇవ్వడంపైనా అభ్యంతరం వ్యక్తమవుతోందంటున్నారు. దీంతో ఈ ఇద్దరి నేతల వల్ల మంత్రి వర్గ విస్తరణకు బ్రేకులు పడ్డాయంటున్నారు. సీనియర్లు అయిన రాజగోపాల్, వివేక్ కు నచ్చజెప్పిన తర్వాతే ఈ విషయంలో ముందుకు వెళ్లాలని పార్టీ భావిస్తోందంటున్నారు.

## ఏపీలో ఈ నెల 15 నుంచి వాట్సాప్ గవర్నెన్స్ పై అవగాహన కార్యక్రమం

అమరావతి : ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ చొరవతో రాష్ట్రంలో వాట్సాప్ గవర్నెన్స్ విధానం అందుబాటులోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఈ విధానాన్ని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లేందుకు ప్రభుత్వం సంకల్పించింది. ఈ నెల 15 నుంచి వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజలకు అవగాహన కలిగించే కార్యక్రమం చేపట్టనున్నారు. గ్రామ/వార్డు సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి... వాట్సాప్ గవర్నెన్స్ సేవలను ఎలా పొందాలనే విషయమై ప్రజలకు వివరించనున్నారు. వారు ప్రజల మొబైల్ ఫోన్ లో 955230009 నెంబరును 'మన మిత్ర' పేరిట సేవ్ చేయనున్నారు. 'మన మిత్ర' కార్యక్రమాన్ని పర్యవేక్షించే బాధ్య తను ప్రభుత్వం జిల్లా కలెక్టర్లకు అప్పగించింది. ప్రతి ఒక్కరూ వాట్సాప్ గవర్నెన్స్ ను ఉపయోగి ంచుకునేలా చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. ప్రస్తుతం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వం 250కి పైగా సేవలు అందిస్తోంది. జూన్ నాటికి వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 500 రకాల సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఆ తర్వాత ఆ సేవలను 1000కి పెంచాలన్నది ప్రభుత్వ లక్ష్యం.

## రొయ్యల ధం తగ్గించొద్దన్న సీఎం చంద్రబాబు, ఆక్వా ఎగుమతులపై సమీక్ష

మొదటి పేజి తరువాయి



స మ స్య కు పరిష్కారం చూపేందుకు భాగస్వాములతో కమిటీ ఏర్పాటు చేద్దామని సిఎం ప్రతిపాదించారు. ప్రస్తుత సమస్యకు పరిష్కారం, భవిష్యత్ కు అవసరమైన ప్రణాళిక రూపొంది ంచేందుకు కమిటీ సూచనలు చేయాలని సిఎం అన్నారు. ఆక్వా రైతులు, ఆక్వా రంగ నిపుణులు, ప్రభుత్వ అధికారులు, భాగస్వాములు, ఎంపెడా ప్రతినిధులు, ఎగుమతిదారులతో కమిటీ ఏర్పాటు చేసి మరింత లోతుగా సమస్యపై చర్చించి పరిష్కారం చూపేందుకు అవసరమైన సూచనలు ఈ కమిటీ చేయనుంది. కమిటీ సూచనల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోనుంది. అమెరికా ప్రభుత్వ కొత్త సుంకాల కారణంగా ఎపిలో ఆక్వా రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ఆక్వా రైతులు, ఆక్వా రంగ భాగస్వాములు, ఎగుమతి దారులు, ప్రభుత్వ అధికారులతో చంద్రబాబు చర్చించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి అభిప్రాయలను తెలుసుకున్నారు. సమస్యను పరిష్కరించడానికి ఉన్న అవకాశాలపై వారితో మాట్లాడారు. ఆక్వా సాగులో 3 లక్షల మంది రైతులు ఉన్నారని... అలాగే, ఈ రంగం పై ప్రత్యక్షంగా, పరోక్షంగా మరో 50 లక్షల మంది ఆధారపడి ఉన్నారని వివరించారు. ఇప్పటికే అనేక సమస్యలతో కుదేలవుతున్న ఆక్వా రంగానికి కొత్త సుంకాలు మరింత నష్టం చేస్తాయని రైతులు, ఎగుమతి దారులు తెలిపారు. ఈక్విడార్ వంటి దేశాలు అనుసరిస్తున్న విధానాలపై చర్చించారు. అమెరికాతో కేంద్ర ప్రభుత్వం సత్వర సంప్రదింపులు జరిపేలా కేంద్రంతో మాట్లాడనున్నారు.

అనూహ్య సమస్య... మద్దతుగా ఉంటాం

ఆక్వా రంగానికి ఇప్పుడు వచ్చింది ఊహించని, అనూహ్య సమస్య అని...దీనికి భయపడి పోకుండా... అంతా కలిసి సమస్య పరిష్కారం కోసం ప్రయత్నం చేద్దామని ముఖ్యమంత్రి అన్నారు. సమన్వయంతో ఉంటేనే ఆక్వా రంగం ముందుకు సాగుతుందని సిఎం అన్నారు. రైతులకు నమ్మకాన్ని కల్గించాల్సిన అవసరం ఉందని సిఎం అన్నారు. ఆక్వాకు ఫ్రెష్ వాటర్ ఇవ్వడం వల్ల వైరస్ లు, వ్యాధులు తగ్గి...పంట నాణ్యత మెరుగుపడుతుందని రైతులు చెప్పగా....దీనికి సిఎం అంగీకారం తెలిపారు. గిట్టుబాటు ధర తగ్గకుండా చూడాలని కోరగా....100 కౌంట్ రొయ్యలకు రూ.220 ధరకు కొనుగోలు చేయాలని వ్యాపారులకు నిర్దేశించారు. దీనికి వ్యాపారులు కూడా సహకరించాలని అన్నారు. సౌత్ కొరియా, యూరోపియన్ యూనియన్ వంటి దేశాలతో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ చేసుకోవడం వల్ల ఫలితాలు ఉంటాయని ఎగుమతి దారులు చెప్పగా... ఈ విషయంపై కేంద్రంతో మాట్లాడతామని సిఎం అన్నారు. ఇప్పటికే లేఖ ద్వారా కేంద్రం దృష్టికి తెచ్చామని... కేంద్రంతో సంప్రదింపులు జరుపుతామని అన్నారు. ఆక్వాలో భాగస్వాములుగా ఉన్న అన్ని వర్గాలు కలిసి సమిష్టిగా అడుగువేస్తేనే... ఈ రంగం నిలబడుతుందని సిఎం అన్నారు.

## ఎన్నికల వరకే రాజకీయాలు : కేంద్ర మంత్రి బండి

మొదటి పేజి తరువాయి

మంగళవారం రోజున కొడిమ్యాల మండల కేంద్రంలోని శివాజీ విగ్రహం నుండి అంగడి బజార్ వరకు 65 లక్షల రూపాయలతో నిర్మించిన రోడ్డును బండి సంజయ్ స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కలిసి ప్రారంభించారు. దీంతో పాటు కొడిమ్యాల మండల పరిధిలో 3 కోట్ల 50 లక్షల రూపాయల కేంద్ర నిధులతో వివిధ రోడ్లు, అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేడిపల్లి సత్యంతో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ "కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా కలిసికట్టుగా పనిచేస్తున్నాం. అందులో భాగంగా రూ.3.5 కోట్ల కేంద్ర నిధులతో కొడిమ్యాల మండలంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు కలిసి ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేస్తే అభివృద్ధి ఏ విధంగా ఉంటదో చూపిస్తామని, ముఖ్యంగా చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని అన్నారు. అందుకోసం రాబోయే రోజుల్లో కేంద్రం నుండి అధిక నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తా" అని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందని ఎన్నికల అప్పుడే రాజకీయ మాట్లాడతామని ఎన్నికల తర్వాత ప్రజాసంక్షేమానికి పాటుపడతామని ఐదు సంవత్సరాలు పార్టీలకతీతంగా అభివృద్ధిపైనే దృష్టి కేంద్రీకరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి విషయంలో ఎక్కడ కూడా రాజీ పడడం లేదని ప్రజా సంక్షేమమే తమ లక్ష్యమని అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల అదనపు కలెక్టర్ బీఎస్ లతా, తహశీల్దార్ రమేష్ ఎంపీడీవో స్వరూప, పంచాయతీరాజ్ అధికారులు చంద్ర శేఖర్, చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్, సింగల్ విండో చైర్మన్ రాజనర్సింగరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, నాయకులు బండా నరసింహా రెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఏలేటి మమతా నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్లపై గుడ్‌న్యూస్ చెప్పిన తెలంగాణ మంత్రి పొంగులేటి

మొదటి పేజి తరువాయి

ఓ ప్రకటనలో వెల్లడించారు. రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు గాను మొదటి దశలో ప్రయోగాత్మకంగా 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈనెల 10వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలులోకి తీసుకురాబోతున్నామని ప్రకటించారు. హైదరాబాద్‌లోని ఆజంపుర, చిక్కడపల్లి, సంగారెడ్డి జిల్లా సదాశివపేట, మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్, వల్లభ్ నగర్, రంగారెడ్డి జిల్లా శంషాబాద్, సరూర్ నగర్, చంపాపేట్, పెద్దపల్లి జిల్లా రామ గుండం, ఖమ్మం జిల్లా కూసుమంచి, ఖమ్మం , మేడ్చల్ , మహబూబ్ నగర్ , జగిత్యాల, నిర్మల్, వరంగల్ ఫోర్ట్, వరంగల్ రూరల్, కొత్తగూడెం, ఆర్మూర్, భువనగిరి, చౌటుప్పల్, నాగర్ కర్నూల్ మొత్తం 22 చోట్ల ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఒకేరోజు ఒకే సమయంలో ఎక్కువ దస్తావేజులు రిజిస్ట్రేషన్ కోసం సమర్పించడం వలన జరిగే జాప్యాన్ని నివారించడానికి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ రోజు వారి పని వేళలను 48 స్లాట్లుగా విభజించడం జరిగిందన్నారు. ప్రజలు నేరుగా 'registration.telangana.gov.in' వెబ్-సైట్ ద్వారా తమకు అనుకూలమైన తేదీ, సమయానికి స్లాట్ బుక్ చేసుకుని ఆ రోజు నిర్ధేశించిన సమయానికి వచ్చి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకుని వెంటనే వెళ్లిపోవచ్చన్నారు. స్లాట్ బుక్ చేసుకోనివారికోసం ఏదైనా అత్యవసర సందర్భాలలో ప్రతిరోజు సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు, ఐదు వాక్ ఇన్ రిజిస్ట్రేషన్లను అనుమతిస్తారని, నేరుగా కార్యాలయానికి వచ్చిన వారికి ఫస్ట్ కం ఫస్ట్ సర్వ్ పద్ధతిలో దస్తావేజులు స్వీకరిస్తారని తెలిపారు.

## మమతా సర్కారుకు ఊరట.. టీచర్ల పోస్టులపై సీబీఐ విచారణ అవసరం లేదన్న 'సుప్రీం'..!

మొదటి పేజి తరువాయి

సంబంధించిన ఇతర అంశాలు, ఆరోపణలపై దర్యాప్తు కొనసాగుతుందని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రభుత్వ ప్రాయోజిత, ఎయిడెడ్ పాఠశాలల్లో 9 నుంచి 12 తరగతులకు ఉపాధ్యాయులతో పాటు గ్రూప్ సీ, గ్రూప్ డీ స్టాఫ్ సిబ్బంది నియామకాల కోసం 2016లో బెంగాల్ సర్కారు రాష్ట్ర స్థాయి సెలక్షన్ పరీక్ష నిర్వహించింది. అయితే, 24,650 ఖాళీల భర్తీ కోసం చేపట్టిన ఈ రిక్రూట్‌మెంట్ పరీక్షకు 23 లక్షల మందికిపైగా హాజరయ్యారు. అనంతరం ఇందులో ఎంపిక ప్రక్రియ చేపట్టి 25,753 మందికి అపాయింట్‌మెంట్ లెటర్లు సైతం అందించారు. ఖాళీల ఉన్న సంఖ్య కంటే ఎక్కువ మందిని నియమించడంపై వివాదం చెలరేగింది. ఉద్దేశపూర్వకంగానే అదనపు పోస్టులను సృష్టించి అక్రమంగా నియామకాలు చేపట్టారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ వ్యవహారంపై విచారణ జరిపిన కలకత్తా హైకోర్టు 2016 నాటి ఆ నియామక ప్రక్రియ చెల్లదంటూ తీర్పును వెలువరించింది. ఈ కేసులో అధికారుల పాత్ర, అవకతవకలపై దర్యాప్తు చేయాలని సీబీఐని ఆదేశించింది. దీనిపై బెంగాల్ సర్కారు సుప్రీంకోర్టును ఆశ్రయించింది. గతంలో విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. సీబీఐ దర్యాప్తుపై స్టే విధించింది. అయితే, ఇప్పటికే 25,753 మంది టీచర్ల నియామకాలు చెల్లవని సుప్రీంకోర్టు ఇటీవల తీర్పును వెలువరించిన విషయం తెలిసిందే.

# ఐకానిక్ భవనాల కోసం అమరావతి పునర్నిర్మాణం


మొదటి పేజి తరువాయి

గతం కంటే భిన్నంగా కేంద్రం ఇప్పటికే అమరావతితో పాటుగా పోలవరం కు నిధులు మంజూరు చేసింది. ప్రపంచ బ్యాంకు నుంచి అమరావతికి తొలి దశ నిధులు విడుదలయ్యాయి. ఇదే సమయంలో అమరావతి కేంద్రంగా చంద్రబాబు ప్రతిపాదనకు ప్రధాని మోదీ ఆమోదం తెలిపారు.

కీలక నిర్ణయం

కూటమి ప్రభుత్వం కొత్త రాజధాని అమరావతి విషయంలో వ్యూహాత్మక నిర్ణయాలు అమలు చేస్తోంది. ఇప్పటి వరకు ఆర్థిక వనరుల సమీకరణ పైన ఫోకస్ చేసిన కూటమి ప్రభుత్వం.. ఇప్పుడు నిర్మాణాల పైన కసరత్తు చేస్తోంది. పలు నిర్మాణాలకు టెండర్లు ఖరారు చేసింది. ఇక, కీలకమైన ఐకానిక్ టవర్స్ టెండర్లు పిలిచేందుకు సిద్దమైంది. ప్రధాని మోదీ చేతుల మీదుగా అమరావతి నిర్మాణ పనులు ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అమరావతికి ప్రధాని అమరావతి పనుల రీ లాంచ్ కోసం ప్రధాని మోదీని ఆహ్వానించాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే ఇదే అంశం పైన ఢిల్లీ పర్యటనలో చర్చించారు. ఈ వారంలో ఢిల్లీ వెళ్లనున్న చంద్రబాబు.. ప్రధానితో భేటీ అయి అమరావతికి ఆహ్వానించనున్నారు. అమరావతి పనుల ప్రారంభ ఘట్టం అట్టహాసంగా నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. నవనగరాల నిర్మా ణం లో భాగంగా ప్రధాని తో ఆ సిటీలకు శంకుస్థాపన చేయించనుంది.

ముహూర్తం ఫిక్స్



ఈ నెలలోనే 23 లేదా 24 తేదీల్లో ప్రధాని అమరావతికి వచ్చే అవకాశం ఉందని. ఇక, టెండర్లు పూర్తయిన వాటి నిర్మాణాలకు షెడ్యూల్ ఖరారు చేస్తోంది. ఐకానిక్ భవనాల కోసం అమరావతి పునర్నిర్మాణ పనులకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇంకా మిగిలి ఉన్న ముఖ్యమైన పనులకు టెండర్లు పిలిచే పనిలో సీఆర్?డీఏ అధికారు లు కసరత్తు చేస్తున్నారు. అమరావతి ప్రభుత్వ సముదాయంలోనే అత్యంత కీలకమైన ఐకానిక్ టవర్లకు వచ్చే వారం టెండర్లు పిలవాలని భావిస్తున్నారు. ఐదు టవర్ల నిర్మాణానికి ప్రస్తుత ధరల మేరకు రూ. 4,687 కోట్ల వ్యయానికి ప్రభుత్వం పాలనాపరంగా ఆమోదించింది.

గతంలో లాగే ఈసారి కూడా మూడు ప్యాకేజీలుగా టెండర్లు ఖరారు చేస్తున్నారు. జేఏడీ టవర్ బేస్‌మెంట్, గ్రౌండ్ ఫ్లోర్ కాకుండా 47 అంతస్తులు కాగా, మిగిలిన 4 హెచ్ఓడీ టవర్లు 39 అంతస్తులుగా డిజైన్ చేశారు.

ప్రధాని పర్యటన వేళ

సీఆర్డీఏ అధికారులు ఇప్పటికే రాయగడ ఉక్కు పరిశ్రమతో పాటు బళ్లారిలోని జిందాల్ కర్మాగారం, తిరుచిరాపల్లిలోని ఎవర్‌సెండై వర్క్‌షాపులను పరిశీలించారు. రాయగడలో ఉక్కు కొని బళ్లారి, తిరుచిరాపల్లిలో ఫ్యాబ్రికేట్ చేయనున్నారు. త్వరలోనే మద్రాస్ ఐఐటీ నిపుణు వచ్చి పునాదుల పటిష్టతను పరిశీలించనున్నారు. రాజధానిలో సువిశాలమైన రహదారులు నిర్మానం చేసి చైన్నై-కోల్‌కతా హైవేతో పాటు ఇన్నర్ రింగ్ రోడ్డుకు అనుసంధానించడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇన్నర్ రింగ్ రోడ్డుకు రాజధానిలోని అన్ని ప్రధాన రోడ్లను అనుసంధానించేలా డీపీఆర్ రూపొందిస్తున్నారు. అమరావతిలో మొత్తంగా రూ 64,721 కోట్ల ఖర్చుతో ప్రారంభిస్తున్న నిర్మాణ పనులను 2028 నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించుకుంది. అమరావతి పర్యటనలో ప్రధాని ఏపీకి ఇచ్చే హామీ పైన ఉత్కంఠ కొనసాగుతోంది.

## సిటీ స్టైల్ జిమ్ లో జరిగే జిల్లా పవర్ లిఫ్టింగ్ ఎంపికలను విజయవంతం చేయండి

జిల్లా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి.



ఎటపాక ( జనం రిపోర్టర్ ): హైదరాబాద్ రామంతపూర్ లో ఏప్రిల్ 18,19 తేదీలలో జరిగే క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ మరియు మే నెలలో 3,4 తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి ఎక్విప్పడ్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాస్థాయి ఎంపిక పవర్ లిఫ్టింగ్ పోటీలను భద్రాచలం సిటీస్టైల్ జిమ్, అంబేద్కర్ సెంటర్ నందు రేపు నిర్వహించడం జరుగుతుంది.కావున భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులందరూ కూడా ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ పోటీలు సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, మాస్టర్స్, పురుషులు, మరియు మహిళలకు, అన్ని కేటగిరీలలో పోటీలు నిర్వహించబడును.ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారుడు వయస్సు ధ్రువీకరణ కొరకు , ఒరిజినల్ ఆధార్ కార్డును తీసుకొని రావలెను. పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత భోజన సదుపాయం కలదు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ జీవి రామిరెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ మరియు ఎడారి ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.


## కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం.



పొన్నూరు ( జనం రిపోర్టర్ ): గుంటూరు జిల్లా పొన్నూరు మండలం బోడపాడు గ్రామానికి చెందిన పెయింటింగ్ కార్మికుడు డొక్కు మాల రాంబాబు గతవారం విద్యుత్ షాక్ తో పని ప్రదేశంలో మృతి చెందాడు. కార్మికుని కుటుంబానికి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నుండి ఆర్థిక సహాయం అందించాలని కూటమి ప్రభుత్వాన్ని ఏఐటీయూసీ పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు ఆరేటి రామారావు డిమాండ్ చేశారు. మంగళవారం చనిపోయిన రాంబాబు కుటుంబానికి పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ రూ.16.600 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. యూనియన్ అధ్యక్షులు గుమ్మడి రోశయ్య , కార్యదర్శి హెబినేజర్ బాబు, ఉపాధ్యక్షులు మాకాని పాండురంగారావు ఆర్థిక సహాయం అందించారు. పెయింటింగ్ కార్మికులను ప్రభుత్వ నిధులతో ఆదుకోవాలని సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని ఎన్నికల ముందు కూటమి పార్టీలు భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని వారు కోరారు.

## స్కౌట్ క్రమశిక్షణ నేర్పుతుంది ఆత్మకూరు ఎస్సై నరేందర్





ఆత్మకూరు/ వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ): స్కౌట్స్ గైడ్స్ విద్యార్థులలో క్రమశిక్షణ పెంపొందిస్తాయని ఆత్మకూరు ఎస్సై నరేందర్ పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూరు పట్టణంలోని శ్రీవాణి ఉన్నత పాఠశాలలో హిందూస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ తెలంగాణ ఆధ్వర్యంలో క్యాంప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ క్యాంపులో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ పట్టణ ఎస్సై నరేందర్ సర్టిఫికెట్లను అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆత్మకూర్ సబ్ ఇన్స్పెక్టర్ వి నరేందర్ పాల్గొన్నారు వారి చేతులా మీదుగా విద్యార్థులకు హిందూస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సర్టిఫికెట్స్ 190 మంది విద్యార్థులు అందుకున్నారు. అలాగే యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఆకాడమిక్ అడ్వైజర్ టి.జె విశ్వేశ్వర్, రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయులు డాక్టర్ రాములు, ప్రిన్స్ పాల్ లత,గంగాధర్, అభిలాష గారు, ఎస్ హెచ్ జి స్టేట్ సెక్రటరీ సంజీత్ నాయుడు క్యాంప్ ఆఫీసర్స్ ఆర్.హరీ కృష్ణ, రాము నాయక్, స్కౌట్స్ మాస్టర్ రాఘవేంద్ర , విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోలవరం నిర్వాసితులకు ఇచ్చే ప్యాకేజీ లో కాలయాపన తగదు

పరిహారం త్వరిత గతిన పూర్తి చేయాలి




వేలేరుపాడు: ( జనం రిపోర్టర్ ): పోలవరం నిర్వాసితులకు న్యాయం చేయాలని 18 సంవత్సరములు నిండిన ప్రతి ఒక్కరికి ప్యాకేజీ ఇవ్వాలని సీపీఐ ఎమ్ ఎల్ ప్రజా పందా ఆధ్వర్యంలో వేలేరుపాడు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు నాయకులు, పోలవరం నిర్వాసితులు, ప్రభుత్వం ఇచ్చిన ఆరు లక్షల రూపాయలకి వడ్డీ కట్టి ఇవ్వాలని డిమాండ్ చేశారు,ప్యాకేజీ విషయంలో కాలయాపన తగదని ఎమ్ ఎల్ పార్టీ నాయకులు అన్నారు,వేలేరుపాడు మండలం మొత్తాన్ని యూనిట్గా తీసుకొని పరిహారం ఇవ్వాలని తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు సిరికొండ,రామారావు,గడ్డల, ముత్యాలరావు కట్ట%శీ%, వీరస్వామి మాట్లాడారు మేడేపల్లి సర్పంచ్ కట్టం, రాంబాబు, నార్లవరం సర్పంచ్ మడివి,రంగమ్మ, తిర్లాపురం సర్పంచ్ సోడే, విజయ,నార్లవరం ఎంపీటీసీ కరటం,రత్తమ్మ,మేడేపల్లి ఎంపీటీసీ కారం, తమ్మయ్య డివిజన్ నాయకులు కారం సత్యవతి, కారం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## పెంబర్తి గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ను మరియు సన్న బియ్యం పంపిణీ ని పరిశీలించిన హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య





హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ను మరియు సన్నబియ్యం పంపిణీని కార్యక్రమం ను ఈ రోజు పెంబర్తి గ్రామంలో అకస్మాత్తుగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మేడం సందర్శించి పరిశీలించినారు గ్రామానికి 83 ఇండ్లు మంజూరి అయినవి 10 మంది ముగ్గులు పోసుకున్నారు,4గురు లబ్ధిదారులు బేస్మిట్ వరకు నిర్మాణం చేసుకున్నారు బేస్మిట్ లేపుకున్న లబ్ధిదారులకు త్వరలో వారి అకౌంట్లో రూ:100000/- జమ అవుతవి అని అన్నారు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసుకునే లబ్ధిదారులు 400 ఎస్ఎఫ్ టి నుండి 500 వరకు నిర్మాణం చేసుకోవాలి అంతకంటే ఎక్కువ నిర్మాణం చేసుకోని అప్పుల పాలు కావద్దని తెలిపారు లబ్ధిదారులు ఇంటి నిర్మాణంకు ఇసుక,మొరం ఇబ్బంది అవుతుంది అని మేడంకి చెప్పగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేస్తాను అని అన్నారు,ఇండ్లు మంజూరి అయినవారు నిర్మాణం త్వరలో నిర్మాణం చేసుకోవాలి,నిర్మాణం చేసుకోని వారు ఉంటే వారు లిఖిత పూర్వకంగా వ్రాసి ఇస్తే వారీ స్థానంలో వేరే వారికీ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు,తర్వాత సన్నబియ్యం పంపిణి చౌకధరల దుకాణాన్ని సందర్శించి పరిశీలించారు లబ్ధిదారులకు సక్రమంగా సన్నబియ్యం పంపిణి చేయాలి ఎలాంటి అవక తవకలు జరగకూడదు అని డీలర్ హెచ్చరించారు, కొత్త రేషన్ కార్డు దారులకు రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారుకలెక్టర్ వెంట హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ధరావత్ రవీందర్ నాయక్,డి ఇ సిద్దార్థ నాయక్,హసన్ పర్తి మండల తహసీల్దార్ చల్ల ప్రసాద్,మండల అభవృద్ధి అధికారి కట్ల కరుణాకర్ రెడ్డి ,హౌజింగ్ ఏఇ నరేందర్ రాజ్,ఇందిరమ్మ ఇండ్ల కమిటి సభ్యులు చైర్మన్ నాగవల్లి శ్రీనివాస్ ప్రత్యేక అధికారికమిటి సభ్యులు జోరుక పూల,తాళ్లపెల్లి రమాదేవి రమేష్,గోపాల్,కొయ్యడ సునీల్,సౌరం సుధాకర్ కన్వీనర్, పరకాల హేమలత పంచాయతీ కార్యదర్శి, ఆర్ఐ పజిల్,కారోబార్ చాతల్ల సదానందం ఇందిరమ్మ ఇండ్ల, రేషణ్ బియ్యం లబ్ధిదారులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరల పెంపుపై ఏఐవైఎఫ్ నిరసన



అమరచింత/ వనపర్తి జిల్లా ప్రతినిది ( జనం రిపోర్టర్ ): కేంద్ర ప్రభుత్వం గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలు పెంచి పేదల నడ్డి విరిచిందని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం డి. కుతుబ్ ఆరోపించారు. సోమవారం అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని నాలుగో వార్డులో ఏఐవైఎఫ్ కార్యకర్తలతో కలిసి ఆయన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూతురు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పేదల పాలిట శాపంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్రోల్ పై రెండు రూపాయల సుంకం విధించడానికి ఆయన వ్యతిరేకించారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని లేనిపక్షంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేసి కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తుందని దేశంలో సామాన్య ప్రజలకు పెంచిన ధరలతో చుక్కలు కనిపిస్తున్నాయని అన్నారు. నిత్యం పేదలవాడే గ్యాస్ పెట్రోల్ ధరలు పెంచడం కేంద్ర ప్రభుత్వానికి తగదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు అనురాగ్, మార్టిన్, విజయ్, ఆదర్శ్, పార్థు, విశాల్, నితిన్ పాల్గొన్నారు.

## రామగుండం లో 800 మెగావాట్ల విద్యుత్ కేంద్ర స్థాపనకు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి అభినందనలు....

టి జి జి ఇ ఎన్ సి ఓ ఉద్యోగులు.....



రామగుండం ( జనం రిపోర్టర్ ): రామగుండం:ఏప్రిల్ 08. ఉదయం స్థానిక గాంధీనగర్లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టి జి జి ఇ ఎన్ సి ఓ (తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థ) ఉద్యోగులు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు రామగుండంలో 800 మెగావాట్ల కొత్త విద్యుత్ కేంద్రాన్ని స్థాపించేందుకు తీసుకున్న చొరవకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ప్రాజెక్టు రామగుండం ప్రాంత అభివృద్ధికి, రాష్ట్రానికి అవసరమైన విద్యుత్ అవసరాలను తీర్చేందుకు ఎంతో మేలు చేస్తుందని ఉద్యోగులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టి జి జి ఇ ఎన్ సి ఓ లో పనిచేస్తున్న పలువురు సీనియర్ ఇంజినీర్లు, సిబ్బంది, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, "రాష్ట్ర అభివృద్ధికి విద్యుత్ అవసరం ఎంతగానో ఉంది. రామగుండంలో ఈ ప్రాజెక్టు ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి, అలాగే విద్యుత్ రంగంలో నూతన మైలురాయి అవుతుంది, విద్యుత్ కేంద్ర స్థాపనకు కృషి చేసిన ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు కి రామగుండం ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.ఇంత పెద్ద ప్రాజెక్టును రామగుండంలో ఏర్పాటు చేయడంపై స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. శాశ్వతంగా విద్యుత్ సమస్యలకు ఇది పరిష్కారం కావచ్చని అభిప్రాయపడ్డారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో సౌకర్యాలు కరువు.. ప్రైవేట్ ఆసుపత్రికి వెళితే ప్రాణాలకు ముప్పు



అమరచింత /ఆత్మకూర్/ వనపర్తి జిల్లా ప్రతినిధి/ ( జనం రిపోర్టర్ ): ప్రభుత్వ ఆసుపత్రికి వెళితే సౌకర్యాల లేని ప్రైవేటు ఆసుపత్రికి వెళ్తే ప్రాణాలకు గ్యారెంటీ లేదు. ఇది మన అమరచింత, ఆత్మకూర్ పట్టణాల్లో రోగులు ఎదుర్కొంటున్న దుస్థితి. వనపర్తి జిల్లా అమరచింత మండలం గ్రామానికి చెందిన అనిత అనే గర్భిణి పురిటి నొప్పులతో సోమవారం రాత్రి 11:30 ప్రాంతంలో అమరచింత పట్టణంలోని దేశాయ్ మురలీధర్ రెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్ళింది. రాత్రివేళ డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో గర్భిణీ స్త్రీని డ్యూటీలో ఉన్న నర్సులు పరీక్షించారు. డెలివరీ చేద్దామని నర్సులు ప్రయత్నించగా బిడ్డ అడ్డం తిరిగిందని ఆత్మకూరు ప్రభుత్వాసుపత్రికి 108 వాహనంలో పంపించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు పరిస్థితి విషమించిందని జిల్లా ఆసుపత్రికి తరలించాలని సూచించారు. ఆ అర్ధరాత్రి వేళ ఎక్కడికి వెళ్లాలో తెలియక కుటుంబ సభ్యులు అనితను ఆత్మకూరు పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు అక్కడ ఆమెను పరీక్షించిన వైద్యులు 40,000 రూపాయలకు ఆపరేషన్ చేస్తామని చెప్పడంతో చేసేదేమీ లేక కుటుంబ సభ్యులు అంగీకరించారు. తీరా ఆపరేషన్ చేస్తూ ప్రసాదానికి ముందే బిడ్డ తల మొండాన్ని వేరుచేసి కుటుంబ బాగుచేతిలో పెట్టారు. శిశు మృతి చెందిందని అనిత కుటుంబ సభ్యులు రోదించారు. ఈ ఘటనపై ఆసుపత్రి వర్గాలను మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా పరిస్థితిని కుటుంబ సభ్యులకు చెప్పి మరి ఆపరేషన్ చేశామని తమ తప్పేమీ లేదని స్పష్టం చేశారు. ఈ ఘటనను తెలుసుకున్న వనపర్తి జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు హుటాహుటిన ఆత్మకూరు పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రి చేరుకొని విచారణ చేపట్టారు. బాధితురాలితో ఆయన వివరణ తీసుకొని డాక్టర్లను ప్రశ్నించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని శ్రీనివాసులు ఆమె ఇచ్చారు.

## పాలకుర్తి మండలంలోని ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకాన్ని గ్రామస్థాయిలో ప్రారంభించిన మనాలి ఠాకూర్....



రామగుండం: ( జనం రిపోర్టర్ ): రామగుండం:ఏప్రిల్ 08. రామగుండం నియోజకవర్గంలోని పాలకుర్తి మండలంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకాన్ని గ్రామస్థాయిలో విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రామగుండం శాసనసభ్యులు మఖాన్ సింగ్ రాజ్ ఠాకూర్




సతీమణి మనాలి ఠాకూర్ పాల్గొన్నారు.పాలకుర్తి మండలంలోని ఎల్కలపల్లి, తక్కలపల్లి, రామారావుపల్లి, కొత్తపల్లి గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమాల్లో వారు పాల్గొని, స్థానిక ప్రజలతో సన్నిహితంగా మమేకమయ్యారు. ఈ సందర్భంగా శ్రీమతి మనాలి ఠాకూర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని, ముఖ్యంగా పేద, మధ్య తరగతి కుటుంబాలకు భరోసాగా నిలిచే ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకం ద్వారా వేలాది కుటుంబాలు లబ్ధిపొందుతున్నాయని తెలిపారు.ప్రతి ఒక్క కుటుంబానికి నాణ్యమైన బియ్యాన్ని సరైన పద్ధతిలో, సమయానికి అందించే విధంగా అధికారులు పనిచేయాలని వారు సూచించారు. గ్రామస్తుల నుండి సమస్యలు, అభ్యర్థనలు స్వీకరించి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. స్థానిక నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు ఈ కార్యక్రమానికి విశేషంగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ, శాసనసభ్యులు మఖాన్ సింగ్ రాజ్ ఠాకూర్ నాయకత్వంలో రామగుండం నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకుసాగుతున్నదని ప్రశంసించారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అవసరమైన సహాయం అందించడమే కాకుండా, వారి మనోభావాలను తెలుసుకుని పరిష్కార మార్గాలను అన్వేషించే దిశగా ముందడుగు పడినట్టు పలువురు ప్రముఖులు అభిప్రాయపడ్డారు.

## పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి పెదకాకాని భారత కమ్యూనిస్టు పార్టీ



పెదకాకాని( ( జనం రిపోర్టర్ ): సిపిఐ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం గ్యాస్ పై పెంచిన 50 రూపాయలు వెంటనే తగ్గించాలని నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుష్పాల సత్యనారాయణ బుజ్జి మాట్లాడుతూ కేంద్రంలో మూడవ దప అధికారం చేపట్టిన కేంద్ర ప్రభుత్వం గత 11 సంవత్సరాలలో అనేకసార్లు గ్యాస్,పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం జరిగిందన్నారు అలాగే క్రూడ్ఆయిల్ ధరలు ప్రపంచ వ్యాప్తంగా తగ్గుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం మాత్రం ధరలు తగ్గించకుండ అదే రేట్లు కొనసాగించటం వలన నిత్యవసర సరుకుల ధరలతో పాటు అన్ని వస్తువులు ధరలు పెరిగి ఆకాశాన్ని అంటుతున్నాయిన్నారు సామాన్యుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందన్నారు నిన్న కేంద్ర పెట్రోలియం మరియు సహజ వాయువుల శాఖ మంత్రి అర్జిత్ సింగ్ పూరి గ్యాస్ సిలిండర్ పై 50 రూపాయలు పెంపును వెల్లడించారని గృహ ఉపయోగాలకు వాడుకుంటున్న 14.2 కేజీ ల గ్యాస్ సిలిండర్ పై 50 రూపాయలు పెంచడం వలన 853 రూ పెరిగిందని,ఉజ్వల పథకం ద్వారా వస్తున్న సిలిండర్ను 500 నుండి 550 కీ పెంచడం దుర్మార్గమన్నారు అలాగే పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని లేనిపక్షంలో పోరాటం ఉధృతం చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి రెంటాల కుమారి అగ్రిగోల్డ్ బాధితుల సంఘం జిల్లా కార్యదర్శి కేతినేని అగస్టీన్ దర్శి లింగారావు ఆర్ మోజేష్ బాబు హుస్సేన్ సిహెచ్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## రెక్క ఆడితే గాని డొక్కాడని పరిస్థితుల్లో ఉన్నటువంటి మహిళకు సహాయం

అరుణాచలేశ్వర ఆర్గనైజేషన్



బాపట్ల జిల్లా:- ( జనం రిపోర్టర్ ): బాపట్ల జిల్లా బాపట్ల మండలం అడవిపల్లి పాలెం పంచాయితీ సునామీ కాలనీలో నివాసం ఉంటున్నటువంటి చోడిపల్లి సీత అనే నిరుపేద మహిళ రెక్క ఆడితే గాని డొక్కాడని పరిస్థితుల్లో ఉన్నటువంటి మహిళకు అనారోగ్యంగా ఉందని హాస్పటల్ కి వెళ్లి డాక్టర్ చూయించగా డాక్టర్ గుండెకు రక్తప్రసరణ జరగటం లేదు గుండె ఆగిపోయే పరిస్థితిలాగాఉంది త్వరగా మీరు డబ్బులు తీసుకొచ్చుకుంటే ఆపరేషన్ చేస్తామని చెప్పగా ఎక్కువ మొత్తంలో డబ్బులు అవసరం అవుతాయి అని తెలుసుకున్న బాధితురాలుసీత,ఉన్నంతటిలోనే మందులు తీసుకొచ్చుకొని తర్వాత ఆపరేషన్ చేయించుకుంటాను అని చెప్పి వచ్చేసేది. గత నెలలో మందులు తెచ్చుకోవటానికి కూడా డబ్బులు లేక ఇబ్బంది పడినటువంటి బాధితురాలి సమస్యను అరుణాచలేశ్వర ఆర్గనైజేషన్ వారి దృష్టికి తీసుకువచ్చిన గోగు శివ అరుణాచలేశ్వర ఆర్గనైజేషన్ వారి స్పందించి సభ్యులందరూ సహకారంతో. విఆర్ కన్స్ట్రక్షన్స్ ప్రోప్రైటర్ గోపాలం రామస్వామి, శశికళ దంపతుల చేతుల మీదగా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసినటువంటి అరుణాచలేశ్వర ఆర్గనైజేషన్ వారు ఈ కార్యక్రమంలో: కొండపాటూరి అనిల్ కుమార్ కొక్కిలిగడ్డ శ్రీనివాసరాజు ఉప్పాల మురళి చందనం రాజేష్ ఎస్.కె నజరుల ఎస్.కే జిలాని పాల్గొన్నారు

## రేణుక ఎల్లమ్మ దేవాలయం దర్శించిన జాతీయ ఎస్సీ కమిషన్ మెంబర్ వడ్డేపల్లి రామ్ చందర్....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 08. జాతీయ ఎస్సీ కమిషన్ మెంబర్ వడ్డేపల్లి రామ్ చందర్ రేణుక ఎల్లమ్మ దేవాలయం దర్శించారు. ఎల్లమ్మ దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.రేణుక ఎల్లమ్మ కమిటి నాయకులు శాలువా తో సన్మానించారు. గౌడ నాయకులను కార్యక్రమ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వడ్డేపల్లి రామ చందర్ మాట్లాడుతూ..



గౌడ్ ల ఐక్యత చాటే విధంగా ఉందని ప్రశంసించారు. ఈ కార్యక్రమం లో మెరుగు హనుమంతు గౌడ్, బాలసాని స్వామి గౌడ్, వంగ శ్రీనివాస్ గౌడ్, మెరుగు యాదగిరి గౌడ్, పైడిపల్లి రామ్మూర్తి గౌడ్, నేరేళ్ళ భీమయ్య గౌడ్, పొన్నంఅంజయ్య గౌడ్ బెందే నాగభూషణం గౌడ్, పొన్నం విజయ్ కుమార్ గౌడ్, పొన్నం విద్య లక్మన్ గౌడ్, మండ రమేష్ గౌడ్,మద్ది శ్రీను గౌడ్, మాచిడి మహేందర్ గౌడ్, గున్నల శ్రీదర్ గౌడ్,గుర్రం గోపి గౌడ్, కదిరే సత్తయ్య గౌడ్ బోడిగే భరత్ ఇంకా గౌడ సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్విమ్మింగ్ లో జాతీయ స్థాయిలో సత్తా చాటిన బాపట్ల జిల్లా కానిస్టేబుల్ నాగ బ్రహ్మారెడ్డి

**అభినందించి మెడల్స్ తో సత్కారించిన జిల్లా ఎస్పీ తుషార్ దూడిస్విమ్మింగ్ పోటీలలో పాల్గొని జాతీయ స్థాయిలో బాపట్ల జిల్లా పోలీస్ ఖ్యాతిని ఇనుమడింప చెయ్యడం అభినందనీయంబ్రహ్మారెడ్డిని ఆదర్శంగా తీసుకొని పోలీస్ సిబ్బంది క్రీడలలో కూడా సత్తాచాటాలి.జిల్లా ఎస్పీ తుషార్ దూడి**



బాపట్ల జిల్లా:- ( జనం రిపోర్టర్ ) : పోలీస్ సిబ్బంది క్రీడలలో సత్తాచాటాలని, క్రీడలలో ప్రతిభ కనబరిచే వారిని ప్రోత్సహిస్తామని జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఐపీఎస్ తెలిపారు. మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో బాపట్ల జిల్లా చందోలు పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ నాగ బ్రహ్మారెడ్డిని జిల్లా ఎస్పీ అభినందించి స్విమ్మింగ్ లో సాధించిన మెడల్స్ తో సత్కారించి ప్రశంసా పత్రాలు అందజేశారు. బాపట్ల జిల్లా చందోలు పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న పిట్టు నాగ బ్రహ్మారెడ్డి 2025 ఫిబ్రవరి 2న విజయవాడలో జరిగిన 25వ కృష్ణా రివర్ క్రాసింగ్ స్విమ్మింగ్ పోటీలలో సత్తా చాటాడు. దుర్గా ఘాట్ నుండి ఈదుకుంటూ 1.5 కిలోమీటర్ల దూరాన్ని 21 నిమిషాలలో పూర్తిచేసి విజేతగా నిలిచాడు. 2025 మార్చి 24 నుండి 28 వ తేదీలలో గుజరాత్ రాష్ట్రంలోని గాంధీ నగర్ లో జరిగిన 72వ ఆల్ ఇండియా పోలీస్ ఆక్వాటిక్స్ క్లస్టర్ ఛాంపియన్షిప్ 2024-2025 పోటీలలో పాల్గొని సత్తా చాటినాడు. ఇతడు గతంలో కూడా స్విమ్మింగ్ పోటీలలో 4 మెడల్స్ సాధించాడు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చందోలు కానిస్టేబుల్ పిట్టు నాగ బ్రహ్మారెడ్డి స్విమ్మింగ్ పోటీలలో సత్తాచాటి మెడల్స్ గెలిచి జిల్లా ఖ్యాతిని జాతీయ స్థాయిలో ఇనుమడింపజేయడం అభినందనీయమన్నారు. గతంలో కూడా 4 మెడల్స్ గెలుపొందినాడన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ, గుజరాత్ లోని గాంధీ నగర్ లో జరిగిన స్విమ్మింగ్ పోటీలలో పాల్గొని విజేతగా నిలవడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. రాబోయే రోజుల్లో కూడా మరెన్నో క్రీడా పోటీలలో పాల్గొని సత్తా చాటాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖలో విధులు నిర్వహించే పోలీస్ అధికారులు సిబ్బంది బ్రహ్మారెడ్డి స్ఫూర్తితో క్రీడలలో పాల్గొని ప్రతిభ కనబరచాలన్నారు. క్రీడలలో మంచి ప్రతిభ కనబరిచే పోలీస్ అధికారులను సిబ్బందిని ప్రోత్సహిస్తామని ఎస్పీ తెలిపారు.




## : మన వార్డు - మన ఎమ్మెల్యే" వేగేశన నరేంద్ర వర్మ రాజు

బాపట్ల జిల్లా:- ( జనం రిపోర్టర్ ) : "మన వార్డు - మన ఎమ్మెల్యే" కార్యక్రమంలో భాగంగా బాపట్ల



పురపాలక సంఘ పరిధిలోని 2వ వార్డు నందు బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఈ రోజు పర్యటించారు.వార్డు నందు అంతర్గత రోడ్లను మరియు డ్రైనేజీలను క్షుణ్ణంగా పరిశీలించారు. డ్రైనేజీ ల పారుదల చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.ఖాళీ స్థలాలలో పిచ్చి మొక్కలు పెరుగుయుండటం చూసి సంబంధిత యజమానులకు నోటీసులు జారీ చేసి స్థలాలను బాగుచేయించాలని అన్నారు.ప్రజల దైనందిన సమస్యలను నేరుగా పరిశీలించారు.ప్రత్యక్షంగా ప్రజల సమస్యలను విని,తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులకు సమస్యల పరిష్కారానికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.అనంతరం 5వ వార్డు నందు 15 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించబోయో అంతర్గత సి.సి డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ శ్రీ.జి.రఘునాథ రెడ్డి,మునిసిపల్ ఇంజనీర్ ఎస్.ఎస్.కృష్ణారెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారి ఎస్.మల్లిఖార్జునరావు మరియు వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## మహిళల్లో ఆత్మస్థైర్యం నింపాలి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



బాపట్ల జిల్లా:- ( జనం రిపోర్టర్ ) : సఖి వన్ స్టాప్ సెంటర్ లో ఆశ్రయం పొందుతున్న బాధిత మహిళల్లో ఆత్మస్థైర్యం నింపాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. బాపట్ల పట్టణంలోని సఖి వన్ స్టాప్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. గృహ హింస నుంచి రక్షణ కోరి వచ్చే బాధిత మహిళలకు సఖి వన్ స్టాప్ సెంటర్ రక్షణ కవచంలా ఉండాలని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో ఏర్పాటైన సఖి వన్ స్టాప్ సెంటర్ మహిళలకు ఎంతో ఉపయుక్తం అన్నారు. సమాజంలో వివిధ రకాలుగా గృహ హింసకు మహిళలు గురవుతున్నారని చెప్పారు. మహిళల హక్కులకు భంగం కలిగించే పరిస్థితి, లైంగిక అవేధింపులు, తదితరమైన ప్రమాదంలో అన్న మహిళలకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందు కొరకే సఖి వన్ స్టాప్ సెంటర్ ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి ఏర్పాటు చేశాయన్నారు. జిల్లాలో ఎక్కడనుండైనా, ఎలాంటి ప్రమాదకరమైన పరిస్థితుల్లోనైనా మహిళలు ఉన్నట్లు సమాచారం వస్తే తక్షణమే సఖి వన్ స్టాప్ సెంటర్ తమ కార్యకలాపాలను ప్రారంభించాలన్నారు. రాజకీయ ఒత్తిడిలు, ప్రలోభాలకు ఎట్టి పరిస్థితులలో గురికారాదన్నారు. అత్యవసరంగా బాధిత మహిళలు ఈ కేంద్రానికి వస్తే ఐదు రోజులపాటు ఆశ్రయం కల్పించే అంశాలపై ఆయన ఆరా తీశారు. ప్రస్తుతం కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న ఓ బాధిత మహిళతో కలెక్టర్ మాట్లాడారు. న్యాయ సలహాలు, సేవలు, వసతి సౌకర్యాలు, సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. ఇక్కడ 14 పోస్టులలో 11 మాత్రమే భర్తీ కాగా, ఒక్కొక్కరిని పిలిచి, వారి విధుల నిర్వహణలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇద్దరు గైర్హాజరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ పనిచేసే సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలన్నారు. ఈ కేంద్రానికి పురుషులను ఎట్టి పరిస్థితులలో అనుమానించరాదన్నారు. ఎవరూ ఇక్కడకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సిబ్బంది చిత్తశుద్ధితో పని చేస్తే బాధిత మహిళలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఆయన వెంట మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి డి రాధ మాధవి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ, తదితరులు ఉన్నారు.

## వచ్చే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ల సంఖ్య గణనీయంగా ఉండాలి - ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



సింగనమల ( జనం రిపోర్టర్ ) : రాబోయే విద్యా సంవత్సరం 2025-26 గురించి సింగనమల నియోజకవర్గ స్థాయిలో ఉన్న మండలాల విద్యాధికారులు, బోధనేతర సిబ్బంది, సంబంధిత అధికారులతో అనంతపురం జిల్లాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ సమీక్ష నిర్వహించారు. గతంలో ఉన్న 117 జి.ఓ. రద్దు, తర్వాత వచ్చే విద్యా సంవత్సరం 2025-26 నుంచి అమలు చేయనున్న విద్యా క్యాలెండర్ గురించి అధికారులతో నియోజకవర్గ ఎమ్మెల్యే చర్చించారు. ప్రభుత్వ పాఠశాలల్లో, గురుకుల పాఠశాలల్లో, మోడల్ స్కూల్స్ , కేజీబీవి పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరం నుండి విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెంచేందుకు విద్యార్థుల తల్లిదండ్రులను ప్రోత్సహించి, ఎక్కువగా అడ్మిషన్లు జరిగేలా చూడాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. అడ్మిషన్లు జరిగేలోపు పాఠశాలల్లో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించాలని, ముఖ్యంగా బాత్ రూమ్స్, నీటి ట్యాంకు, పైప్ లైన్ లు, విద్యుత్ పరికరాలు, సైన్స్ ల్యాబ్లు తదితర అంశాలపై చేపట్టవలసిన మరమ్మతు పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. వేసవి కాలం నేపథ్యంలో నిర్వహిస్తున్న ఒంటిపూట పాఠశాలలో విద్యార్థులకు నీటి మరియు ఇతర సౌకర్యాలలో సమస్యలు రాకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. ఈ సమీక్షా సమావేశానికి వివిధ మండలాల మండల విద్యాధికారులు, బోధనేతర సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

## వేములపల్లి శ్రీకృష్ణ పూర్తి ప్రజలకు ఆదర్శం



రేపల్లె ( జనం రిపోర్టర్ ) : చెయ్యెత్తి జై కొట్టు తెలుగోడా గతం ఎంతో ఘన కీర్తి కలవాడ అనే గేయాన్ని రచించి తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని దశదిశలా చాటి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిపోయిన మహనీయులు, సిపిఐ నాయకులు, బాపట్ల నియోజకవర్గ తొలి శాసన సభ సభ్యులు వేములపల్లి శ్రీకృష్ణ పోరాట స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సిపిఐ, రేపల్లె ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీలు పిలుపునిచ్చారు. వేములపల్లి శ్రీకృష్ణ 25వ వర్ధంతిని పురస్కరించుకుని రేపల్లె మండలం బేతపూడి గ్రామంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభకు మూడు పర్యాయాలు ఎంఎల్ఏగా గెలుపొంది పేద ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయులు వేములపల్లి శ్రీకృష్ణ అని అన్నారు. వేములపల్లి ఆదర్శాలను పునికిపుచ్చుకుని ప్రజా శ్రేయస్సు కోసం పార్టీ కార్యకర్తలు ఉద్యమించాలని బాలాజీలు కోరారు.తొలుత రేపల్లె ఏరియా సిపిఐ సీనియర్ నాయకులు మేకా రామకోటేశ్వరరావు 11వ వర్ధంతి సందర్భంగా సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు. రామ కోట్టేశ్వరరావు పాత రేపల్లె తాలూకా పేదలకు నివేశన స్థలాలు కోసం రైతాంగ, కార్మిక సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన పోరాటాలు, త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యదర్శి చొక్కాకుల శివ శంఖర్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సిరంశెట్టి శ్రీనివాసరావు, శివరామకృష్ణ, రమేష్, లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు. ..

## నార్పలలో అంగన్వాడీలకు పోషణ పక్వాడ పై అవగాహన సదస్సు



నార్పల ( జనం రిపోర్టర్ ) : మండల కేంద్రంలోని ఐసీడిఎస్ కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలకు ఈనెలలో అంగన్వాడీ కేంద్రాలలో జరగబోయే పోషణ పక్వాడ కార్యక్రమం పై సమావేశంను మంగళవారం సిడిపిఓ భారతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈనెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు 15 రోజులు పోషణ పక్వాడ అనే కార్యక్రమం ప్రతి అంగన్వాడీ కేంద్రంలోనూ ప్రతిరోజు నిర్వహించాలని అంగన్వాడీ కార్యకర్తలకు సిడిపిఓ భారతి తెలియజేశారు. ప్రతిరోజు ఒక అంశం వారీగా, ప్రతి 15 రోజులు జరుగుచున్న ఈ కార్యక్రమం కేంద్రంలోని ప్రతి అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించాలని, దీని ప్రత్యేకత గురించి తల్లులకు అవగాహన కల్పించాలని, అందులో భాగంగా 1000 రోజులు ప్రణాళిక అనగా గర్భవతిగా తొమ్మిది నెలలు మరియు బిడ్డకు మొదటి 2 సంవత్సరాల వరకు తీసుకోవలసిన సంరక్షణగా తెలియజేశారు. ముందుగా తల్లికి అవగాహన, గర్భవతికి బరువు పెరగడం, వారిని పర్యవేక్షించడం, వారు తీసుకోవలసిన ఆహార శుభ్రత, ఆరోగ్య నియమాలపై అవగాహన కల్పించాలని సిడిపిఓ తెలియజేశారు. ఈ అవగాహన సదస్సులో సూపర్వైజర్లు రాజామణి, శాంతమ్మ, లావణ్య, సునాలని, మధుమాలిని, బిపిసి లావణ్య, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ కుమారుడు త్వరగా కోలుకోవాలని పూజలు చేసిన కుక్కునూరు జనసేన నాయకులు



కుక్కునూరు ( జనం రిపోర్టర్ ) :పోలవరం శాసన సభ్యులు శ్రీ చిర్రి బాలరాజు సూచన మేరకుకుక్కునూరు జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ములిశెట్టి యుగందర్ ఆధ్వర్యంలో ఈరోజు ఏపీ డిప్యూటీ సీఎం శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారి చిన్న కుమారుడు మార్క్ శంకర్ సింగపూర్లో విద్యనభ్యసిస్తున్నాడు. తాను చదివే పాఠశాలలో అనుకోకుండా ఫైర్ ఆక్సిడెంట్ జరిగినది. అఫైర్ ఆక్సిడెంట్ లో మార్క్ శంకర్ చిక్కుకున్నాడు అతనికి కొంచెం తీవ్ర ఊపిరితిత్తుల శ్వాసా ఇబ్బందిగ ఉండటం తో హుటాహుటీన. హాస్పిటల్ లో జాయిన్ చేసేరు. ఈ విషయం తెలుసుకున్న పవన్ కళ్యాణ్ గారు పర్యటన ఉండటం వలన పర్యటన ముగిసిన వెంటనే హుటాహుటిన సింగపూర్ బయలుదేరనున్నారు. వారి కుమారునికి ఏమి జరగకుండా క్షేమంగా ఉండాలని కుకునూరు జనసేన పార్టీ ఆధ్వర్యంలో కుక్కునూరు శివారులోని ఆంజనేయ స్వామి గుడి వద్ద పూజా



కార్యక్రమం చేయడం జరిగింది .మార్కు శంకర్ త్వరగా కోలుకోవాలని అదేవిధంగా రాష్ట్ర ప్రజలందరూ మార్క్ శంకర్ క్షేమంగా ఉండాలని ఎదురుచూస్తున్నారు .ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు ములిశెట్టి యూగందర్, ఉపాధ్యక్షుడు మొదుంపరపు వెంకన్నబాబు,ప్రచార కార్యదర్శి సమయమంతుల లక్ష్మణ్, ఉన్నత పాఠశాల చైర్మన్ గందం నాగరాజు, కుకునూర్ గ్రామ అధ్యక్షుడు సీతారామయ్య,,జగదీశ్, కిట్టం వెంకన్నబాబు, , రామారావు,బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## మూడు సంవత్సరాలుగా ముట్టుకోని మురికి కాలువలు....

### పట్టించుకోని మునిసిపల్ అధికారులు...



రామగుండం( జనం రిపోర్టర్ ) :రామగుండం:ఏప్రిల్ 08. రామగుండం గంగానగర్ కాలనీ లోని కొమరం భీం నగర్ గత మూడు సంవత్సరాలు గా మురికి కాలువలు చేత్త నిండిపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారని, ట్రాన్సుర్ జంక్షన్ ను తొలగించాలని అధికారులకు విన్నపించుకుంటే కనీసం పట్టించుకునే నాధుడే లేదని, కాలనీ వాసులు వెంకట్ లక్ష్మి తెలిపారు. చాలాసార్లు మున్సిపల్ అధికారులకు వినతి పత్రం ఇచ్చిన, ఫోన్ చేసిన కనీసం పట్టించుకోలేదని, పిల్లలకు విష జ్వరాలతో బాధపడుతున్నారని కాల్వను వెంటనే పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వెంకటలక్ష్మి. పుష్పలత, రాధ. మల్లేశ్వరి,సహజ. జయ, ఉమా,శోభ,మల్లమ్మ,లక్ష్మి, స్వప్న, కనకలక్ష్మి,రెహానా రేష్మ, గౌస్, రాజేశం, తదితరులు పాల్గొన్నారు

## చెరుకు రైతుల బకాయిలను వెంటనే చెల్లించాలి: కే రాజన్న



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి( జనం రిపోర్టర్ ) :చెరుకు రైతుల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కే. రాజన్న ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. రైతులకు విత్తన బిల్లులు, చెరుకు బిల్లులు చెల్లించాలని సోమవారం కొత్తకోట మండలం రామకృష్ణాపురంలోని కృష్ణవేణి చెరుకు ఫ్యాక్టరీ వద్దకు చేరుకొని ఫ్యాక్టరీ యజమాని రవికుమార్ కు విజ్ఞప్తి చేశారు. అనంతరం కేన్ అసిస్టెంట్ కమిషనర్ రవీంద్రావు డీజీఎం మురళిలను కలిసి రైతుల సమస్యలను వివరించారు. చెరుకు కోతులకు సరిపడా లేబర్ పంటలను రప్పించాలని వచ్చే సీజన్ లో సబ్సిడీలు కొనసాగించి చెరుకు అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు రూ.6 కోట్ల బకాయిలను రైతులకు చెల్లించేటట్లు చూడాలని వారు వినతిపత్రం అందించారు. చెరుకు రైతుల సమస్యలు పరిష్కరించి వారం రోజుల్లోగా ఉన్న బకాయిలు మొత్తం చెల్లిస్తామని అసిస్టెంట్ కమిషనర్ రైతులకు హామీ ఇచ్చినట్లు రాజన్న తెలిపారు.

## జి.డి.కె 11ఇంక్లైన్ గనిని తనిఖీచేసిన ఎన్. బానోత్ వెంకన్న...



రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:ఏప్రిల్ 08.మంగళవారం జి.డి.కె 11ఇంక్లైన్ గనిని తనిఖీ చేయటానికి ఎన్.బానోత్ వెంకన్న డి ఎం ఎస్ మైనింగ్ , గనికి రావటం జరిగింది. మొదట గని ఏజెంట్ కార్యాలయం నందు గణిలోని వివిధ సీమ్ ల ప్యానెల్, గని యొక్క ప్లాన్ లను పరిశీలించటం జరిగింది. గని యొక్క ఉత్పత్తి ఉత్పధకను, గని లో తీసుకోవల్సిన రక్షణ చర్యల గురించి వివరించటం జరిగింది. తధానంతరం గని లోని 3 సీమ్ 2 ఎస్ ఇసి ను తనకీ చేసి తగు సలహాలు సూచనలను చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గని ఏజెంట్ సి. శ్రీనివాస్ ,గని మేనేజర్ .బి. మల్లేశం , రక్షణ అధికారి మల్లేష్ ,గని డిప్యూటీ ఎస్ ఎస్ ఓ వై. హనుమండ్లు , పిట్ ఇంజనీర్ డి. రాకేష్ ,గని వర్క్స్ మెన్ ఇన్స్పెక్టర్లు ఇతర అధికారులు పాల్గొనడం జరిగింది.

## విజ్ఞాన్స్ యూనివర్సిటీ అధ్యాపకురాలికి డాక్టరేట్ ప్రధానం.



పొన్నూరు (జనం రిపోర్టర్) :చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ సువర్ణ బురదగుంట అనే అధ్యాపకురాలికి సీఎస్ఈ విభాగంలో తమ యూనివర్సిటీ పీహెచ్డీ పట్టా అందించిందని వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ "అటెన్షన్%-%బేస్డ్ డీప్ లెర్నింగ్ అప్రోచెస్ ఫర్ ఎన్హ్యాన్స్ ప్రొడక్ట్ రెకమెండేషన్ సిస్టమ్స్" అనే అంశంపై ఆమె పరిశోధన చేశారని తెలియజేశారు. ఈమెకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని సీఎస్ఈ డిపార్ట్మెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శివాది బాలకృష్ణ గైడ్గా వ్యవహరించారని పేర్కొన్నారు. ఈమె తన పరిశోధనలో భాగంగా 1 ఎస్సీఐ, 2 స్కోపస్ పేపర్లు పబ్లిష్ చేశారని వెల్లడించారు. పీహెచ్డీ పట్టా పొందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ సువర్ణ బురదగుంటను వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

## ఆర్నకొండ రాగంపేట రోడ్డు మరమ్మత్తులు ఆదేశించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

స్పందించిన మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్



చొప్పదండి,(జనం రిపోర్టర్) :మండల పరిధిలోని ఆర్నకొండ రాగంపేట గ్రామాల మధ్య రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రజలకు రాకపోకలకు తీవ్రస్థాయిలో ఇబ్బందులు ఎదురయ్యాయి.గత కొద్ది రోజుల కిందట కురిసిన అకాల వర్షాల వల్ల ఆ గుంతలలో భారీ స్థాయిలో నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.దీనిపై ఎమ్మెల్యే తక్షణమే స్పందించారు .మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ కు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు వెంటనే మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరీ మహేష్ స్పందించి తన సొంత ఖర్చులతో ఆర్నకొండ రాగంపేట గ్రామాల మధ్య ఏర్పడిన గుంతలను పూడ్చేందుకు సుమారుగా 40 ట్రిప్పులకు పైగా మొరాన్ని పోసి ట్రాక్టర్ తో చదును చేయించి మరమ్మత్తులు చేపట్టారు.దీనితో గ్రామస్తులు హర్షం వెలిబుచ్చారు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న ఎమ్మెల్యే స్పందించడం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొంటున్నారు తన సొంత డబ్బులతో మరమ్మత్తులు చేయించిన మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరీమహేష్ ను అర్నకొండ రాగంపేట గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈర్ల స్వామి జక్కుల అనిల్ కుమారస్వామి కాంగ్రెస్ యువజన అధ్యక్షులు నల్లల అఖిల్ మామిడి రాజేశం కల్లెం రవీందర్ రెడ్డి బూస భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘ స్థలము ఆక్రమణ అనుమతులు లేకుండా ఆలయ నిర్మాణం

జనసేన పార్టీ కార్యకర్తల పేరుతో నిర్మాణం



రేపల్లె ,(జనం రిపోర్టర్) :పురపాలక సంఘానికి చెందిన రోడ్డు మార్జిన్ ఆక్రమణకు గురైంది. జనసేన పార్టీ కార్యకర్తల మంటూ ఎటువంటి అనుమతులు తీసుకోకుండా ఆలయ నిర్మాణం పేరుతో ఆక్రమించారు. పట్టణంలోని పదో వార్డు, ప్రకాశం మున్సిపల్ పాఠశాల వెనుక భాగంలో ప్రహరీ గోడను ఆనుకొని ఉన్న ఖాళీ స్థలంలో శ్రీరామనవమిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన చలువ పందిళ్ళలోని శ్రీ సీతా రాముల విగ్రహాలను, ప్రస్తుతం ఆక్రమిత ప్రదేశంలో నిర్మిస్తున్న నిర్మాణంలో ఉంచేందుకు సన్నహాలు చేస్తున్నారు. ప్రహరీ గోడకు ఇవతల వైపు అంగన్వాడి, అప్పర్ ప్రైమరీ పాఠశాలలు ఉండగా అవతల వైపు ఖాళీ స్థలంలో గుడిని నిర్మిస్తున్నారు. ఇప్పటికే పట్టణంలో ఉన్న రోడ్లన్నీ మున్సిపల్ అధారిటీ మార్గదర్శకాలకు విరుద్ధంగా ఉండటంతో భవన నిర్మాణాలు చేపట్టే వారికి టౌన్ ప్లానింగ్ అధికారులు చుక్కలు చూపిస్తున్నారు. వివిధ అనుమతుల పేరుతో ప్రజలకు ఉన్న సొంత స్థలాలను కూడా భవిష్యత్తు అవసరాల కోసం 30 అడుగుల రోడ్డు నిర్మించాలంటే ముందస్తుగా భవన నిర్మాణం చేపట్టే ఓనర్ల చేత పక్కా రిజిస్ట్రేషన్ చేయించుకుని అనుమతులు ఇస్తున్నారు. అయితే ప్రస్తుతం ప్రకాశం స్కూలు వెనుక ఉన్న రోడ్డు 30 అడుగులు కూడా లేదు. ఇలాంటి రోడ్డు మార్గంలో అనుమతులు లేకుండా ఆలయ నిర్మాణం చేపట్టడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. దేవుడి కోసమని వదిలేస్తే మరొకరు వచ్చి స్కూల్ వెనుక భాగంలో వేరొక నిర్మాణం చెయ్యరని గ్యారెంటీ ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. రోడ్డు మార్జిన్ లో పురపాలక సంఘం అనుమతులు లేకుండా జన సేన పార్టీ కార్యకర్తల పేరుతో ఇలాంటి కట్టడాలు కట్టడం సరైన పద్ధతి కాదని పట్టణ ప్రముఖులు సూచిస్తున్నారు. ఇలాంటి వారికి అవకాశం ఇస్తే భవిష్యత్తులో మరిన్ని ఆక్రమణలు జరిగే అవకాశం లేకపోలేదని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## అశ్వారావుపేట మండల అధ్యక్షుడు బండారు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో



(జనం రిపోర్టర్) : ఏర్పాటుచేసిన బీజేపీ క్రియాశీల సభ్యుల సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి హాజరుఅయ్యారు. బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అశ్వారావుపేటమండలంలో సభ్యత్వాలు చేయించిన కార్యకర్తలులను



అభినందిస్తూ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా జరగవలసిన కార్యక్రమాల దిశా నిర్దేశం చేశారు. 10,11,12 వ తేదీల్లో గావ్ చలో భస్తి చలో కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. ఏప్రిల్ 14వ తేదీ నాడు అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలతో అలంకరించి నివాళులు అర్పించవలసిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జల్లిపల్లి అరవింద్, చిట్టి శ్రవణ్ కుమార్, మెట్ట వెంకటేష్, ఎస్విటి కొండ, మద్దాల దేవి, తాళం మణికంఠ,సోలస పుష్కర్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయ అనుబంధ శాఖలతో సమీక్షా సమావేశం.

ఎంపిడిఓ ఎల్ యాదగిరి ఈశ్వరరావు




రాజవొమ్మంగి,(జనం రిపోర్టర్) : అల్లూరి జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి మండలంలో వ్యవసాయ శాఖ,అనుబంధ శాఖలు సమన్వయంతో ప్రకృతి వ్యవసాయం అమలు చేయుటకు రైతు సాధికార సంస్థ స్థానిక ఎంపీడీఓ యాదగిరిశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం ఎంఈఓ కార్యాలయ సమావేశపు హాల్ నందు మండల కన్వర్జెన్సీ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం అమలులో అన్ని రకాల లైన్ డిపార్ట్ మెంట్స్ కలసి ఆయా శాఖల్లో నిర్వహించు కార్యక్రమాలు గురించి తెలియజేశారు.ప్రకృతి వ్యవసాయంలో పండించిన పంటలను తినడం వలన ఆరోగ్యం,ఆదాయం,ఆనందం కలుగుతుందని తెలియజేసారు.రసాయన ఎరువులు వాడకం వలన వాతావరణంలో మరియు నేలలో కలిగే మార్పులను తెలియపరిచి దానికి భిన్నంగా ఇప్పుడు ప్రకృతి వ్వరసాయ విధానాలను ప్రతీ గ్రామంలో అమలు చేయలనీ తెలిపారు.అనంతరం డీఎల్ఎంపీ శ్రీనివాసు(ఆర్ వై ఎస్ ఎస్) మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం పట్ల, రాజవొమ్మంగి మండలంలో జరుగుతున్నటివంటి విధానాలను క్లుప్తంగా వివరించారు. రానున్న 5సంవత్సరంలలో ఏ విధంగా కార్యక్రమాలు అమలు చేస్తామనేది కూడా వివరించారు.ఈ సందర్భంగా మండల లెవెల్ కమిటీ వారుచేసే పని వివరాలను తెలపాలని ఎంపిడిఓ కోరారు. 2025 సంవత్సరం కేఏపీ ప్రణాళిక ప్రకారం గ్రామంలో వున్న పంటలు మరియు విస్తీర్థం ఆధారంగా సర్వే చేయాలని,ఈ సర్వేని వాళ్ళ యొక్క మొత్తం విస్తీర్ణంకి నవధాన్యాలు కొనుగోలు కొరకు గ్రామ సంఘంలో లోన్ తీసు కొని పిఎండిఎస్ కిట్స్ తయారు చేసి రైతులకి అందించాలని ప్రకృతి వ్యవసాయ విభాగం డీఎల్ఎంపి శ్రీనివాస్ తెలియచేసారు.ఈ సమావేశంలో అగ్రికల్చర్,హార్టికల్చర్, ఫారెస్ట్,వెలుగు,ఎన్ఆర్ఇజిఎస్,ఎడ్యుకేషన్ కార్యాలయ అధికారులు,సిబ్బంది ఏపీసీఎన్ఎఫ్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే, ఏప్రిల్ 19 నుండి నిరవధిక సమ్మె కు వెళ్తాం...

సిఐటియు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సీపెల్లి రవీందర్...



రామగుండం:( జనం రిపోర్టర్ ) :రామగుండం:ఏప్రిల్ 08. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఏప్రిల్ 19న. సమ్మెకు వెళ్తామని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సీపెల్లి రవీందర్ హెచ్చరించారు. అంతర్గాం టి టి ఎస్ కార్యదర్శి ఒత్తిళ్ల కారణంగా ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్న రాజేష్ కి మెరుగైన వైద్యం అందించాలని అయన డిమాండ్ చేశారు.కార్యదర్శిని వెంటనే విధుల నుండి తొలగించి తగు చర్యలు తీసుకోవాలని, అయన సంబంధిత అధికారులను కోరారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ సిఐటియు అంతర్గాం మండల కమిటీ ఆధ్వర్యంలో అంతరాం ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం సూపరెండింట్ కు సమ్మె నోటీసు తో పాటు వినతి పత్రం అందజేశారు.అనంతరం గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సీపెల్లి రవీందర్ మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు గత 40 సంవత్సరాలుగా పంచాయతీ నే నమ్ముకుని సేవలు చేస్తున్నా కనీస వేతనాలు గాని, ఉద్యోగ భద్రత గాని లేనటువంటి పరిస్థితి దాపురించిందన్నారు. ప్రతి నెల వేతనాలు



రాని పరిస్థితి ఉందని ముఖ్యమంత్రి స్వయంగా జనవరి నుండి గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లిస్తామన్నా హామీ నేటికి నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వంలో ఇప్పటి మంత్రులు స్వయంగా కనీస వేతనాలు అమలు చేస్తామని, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేస్తానని, ఉద్యోగ భద్రత కల్పిస్తానని, 34 రోజుల సమ్మెసందర్భంగాఇచ్చిన అనేక హామీలను విస్మరించడం జరిగిందన్నారు.ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 51 ద్వారా నైపుణ్యం లేని పనులు చేయించడం వల్ల రాష్ట్రంలో 200 పైన కార్మికులు చనిపోయారని అన్నారు. ఇన్సూరెన్స్ సౌకర్యం లేక ఆ కుటుంబాలు వీధిన పడ్డాయని, పంచాయతీలలో దాదాపు 90 శాతం దళితులని వివక్షతతో మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయకుండా, ప్రభుత్వం దాటవేత ధోరణి అవలంబిస్తుందని 51 జీవో సవరించాలని కోరారు.మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ కల్పించాలని పర్మినెంట్ చేయాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక సమ్మెలు, పోరాటాలు, ధర్నాలు చేస్తున్నా నిప్పుల మీద నీళ్లు చల్లిన విధంగా వేతనాలు చెల్లిస్తున్నారని, ఇచ్చే వేతనాలు కూడా 9,500 అందరికీ అందడం లేదన్నారు. ప్రతి నెల గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని లేని పక్షంలో ఈనెల 19 తర్వాత ఏరోజు నుండై న రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెలోకి వెళ్తామని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సమ్మెలోకి వెళ్లకుండా చర్యలు చేపట్టి న్యాయం చేయాలని కోరారు. అనంతరం జిల్లా లోని నాయకత్వం నిరవధిక సమ్మెను విజయవంతం చేయాలని కార్మికులకు అయన పిలుపునిచ్చారు. అదేవిధంగా అంతర్గాం టి టి ఎస్ లో కార్యదర్శి ఇబ్బందుల కారణంగా రాజేష్ అనే మల్టీపర్పస్ వర్కరు హెయిర్ కలర్ తాగి ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని ఆరోపించారు.రాజేష్ కు మెరుగైన వైద్యం అందించాలని అదేవిధంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి ని విధుల నుండి తొలగించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఏప్రిల్ 10న మండల వ్యాప్తంగా గ్రామపంచాయతీ సిబ్బంది అందరూ పనులు బహిష్కరించి, ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని రవీందర్ పిలుపునిచారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు మాలెం సురేష్, పెంద్రు మల్లారెడ్డి, తమ్మనవేని శంకర్, కొండ పితంబరం, రాపోల్ విద్యాసాగర్ రావు, భీమయ్య,శంకర్,భాగ్యా,మల్లేష్,గౌసిద్దీన్, శ్యామ్ కుమార్, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి నీటి బిందువు - జల సింధువు విశిష్ట కార్యక్రమం...

సింగరేణి వ్యాప్తంగా 50 మినీ చెరువుల ఏర్పాటు, అభివృద్ధి భూగర్భ జలాల పెంపుదలకు ప్రత్యేక ప్రణాళిక....



రామగుండం( జనం రిపోర్టర్ ) :రామగుండం:ఏప్రిల్ 08. నీటి కుంటలుగా మూత పడిన ఓ.సి. సంపులుఓవర్ బర్డెన్ గుట్టల మధ్య నీటి తటాకాలు ఏర్పాటు, ఎండకాలంలో కూడా సింగరేణి ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించే ప్రయత్నం.రెండు కిలోమీటర్ల పరిధిలో సహజ చెరువులు, కుంటల్లో నీటి నిల్వకు చర్యలు,జీవావరణ వృద్ధికి, జలచరాలు, పశుపక్ష్యాదుల పెరుగుదలకు ఊతం సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాలు..పర్యావరణహిత మైనింగ్ ను పాటిస్తూ, కోట్లాది మొక్కలను నాటి దేశవ్యాప్తంగా మంచి పేరు తెచ్చుకున్న సింగరేణి సంస్థ, తాజాగా సింగరేణి ప్రాంతంలో భూగర్భ జలాల అభివృద్ధికి "సింగరేణి నీటిబింధువు - జల సింధువు" అనే నినాదంతో ఒక విశిష్ట పరాయవరణహిత, ప్రజోపయోగ కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించింది. సకల జీవరాసులకు, పంటలకు ప్రాణప్రదమైన నీటి విలువను గుర్తిస్తూ, మైనింగ్ ప్రాంతంలోనూ, ప్రాంతానికి వెలుపల రెండు కిలోమీటర్ల పరిధిలోను 50 మినీ



చెరువులను ఏర్పాటు చేయాలని, ప్రస్తుత చెరువులలో పూడికతీత పనులు చేపట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం నిర్వహించిన వీడియో సమీక్ష సమావేశంలో సీఎండీ ఎన్.బలరామ్ ఏరియాల జీఎం లతో, అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జలవనురుల వృద్ధికి కొన్ని మార్గదర్శకాలను ఖరారు చేశారు. ఈ సందర్భంగాఛైర్మన్ ఎన్.బలరామ్ మాట్లాడుతూ.. సింగరేణి ప్రాంతంలో భూగర్భ జలాలను పెంచడం కోసం, సమీప గ్రామాల ప్రజలకు ఎండాకాలంలో సైతం స్వచ్ఛమైన తాగునీరు అందించడం కోసం, ప్రతి నీటిబొట్టును సద్వినియోగం చేసే చర్యల్లో భాగంగా నీటి బిందువు- జలసింధువు అని నినాదంతో జల వనరుల పెంపుదలకు చర్యలు తీసుకోవాలన్నారు. సింగరేణి చేపట్టనున్న చర్యల వల్ల సింగరేణి ప్రాంతంలో భూగర్భ జలాలు గణనీయంగా పెరుగుతాయని, తాగునీరు ,సాగునీటి అవసరాలకు కూడా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో భూగర్భ జలాల పెంపుదలకు తీసుకోవలసిన చర్యలపై చర్చించి ప్రాథమికంగా కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు.సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల్లో ఇప్పటికే బొగ్గు తవ్వగా ఏర్పడిన ఖాళీ సంపుల్లో నీటి శాతాన్ని పెంచాలని, తద్వారా సమీప ప్రాంతాల్లో వాటర్ టేబుల్ (నీటిఫలకం) ను వృద్ధి చేయాలని నిర్ణయించారు.ఓపెన్ కాస్ట్ గనుల ఓవర్ బర్డెన్ దంపుల మధ్య ఏర్పడే లోతట్టు ఖాళీ ప్రదేశాలను ఇకపై చిన్నపాటి నీటి తటాకాలుగా తీర్చిదిద్దాలని, వీటిని వర్షపు నీటితో, లేదా ఓపెన్ కాస్ట్ నుండి బయటకు పంపించే నీటితో నింపాలని భావిస్తున్నారు. పైవిధంగా ఏర్పాటు చేసిన జల వనరు కేంద్రాల లోనికి నీరు చేరడానికి, చేరిన నీరు బయటకు పంపించి సద్వినియోగం చేయడానికి కొన్ని సివిల్ నిర్మాణపు పనులు కూడా శాఖాపరంగాచేపట్టాలని నిర్ణయించారు.అలాగే సింగరేణి గని ప్రాంతాలకు వెలుపల 2 కిలోమీటర్ల పరిధిలో ఉన్న తరాల నాటి చెరువులు, కుంటలను కూడా అభివృద్ధి చేయాలని, వాటిలో ఎక్కువ నీరు నిలువ ఉంచేందుకు పూడిక తీయడం వంటి పనులు కూడా చేపట్టాలని నిర్ణయించారు.ఇందుకు స్థానిక గ్రామపంచాయతీలు, స్థానిక సంస్థల అంగీకారాన్ని పొంది, ఈ పనుల్లో స్థానికులు పాల్గొనేలా చూడాలని కూడా నిర్ణయించారు.పై చర్యల వల్ల సింగరేణి ప్రాంతంలో భూమి లోపల నీటి ఫలకం పెరిగి జలవనరులు వృద్ధి చెందుతాయని, ఈ నీటిని తాగునీరు, సాగునీటికి కూడా వినియోగించేలా జాగ్రత్తలు తీసుకోవాలని యోచిస్తున్నారు. ఈ తటాకాలు కేవలం జల వనరుల పెంపుదలకు మాత్రమే కాక ఆ ప్రాంత జీవావరణ పరిరక్షణ కూడా ఉపయోగపడతాయని, వీటిలో చేపలు, కప్పలు వంటి జలచరాలను కూడా వృద్ధి చేయవచ్చు అని భావిస్తున్నారు. సింగరేణి ఏర్పాటు చేయనున్న ఈ జల వనరుల కేంద్రాల లోని నీటిని శాస్త్రీయంగా ఎప్పటికప్పుడు పరీక్షిస్తూ నాణ్యత పెంపుదలకు చర్యలు తీసుకోవాలని కూడా నిర్ణయించారు.కేంద్ర ప్రభుత్వ పర్యావరణ శాఖ వారి సూచన మేరకు సింగరేణి సంస్థ ఈ భారీ పర్యావరణహిత పథకాన్ని అమలు చేయటానికి ప్రణాళికలు సిద్ధం చేస్తుంది.ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె.వెంకటేశ్వర్లు (పా, పి అండ్ పి), హైదరాబాద్ కార్యాలయం నుండి ఈడీ (కోల్ మూమెంట్) ఎస్ డి ఎం.సుభానీ, ఫారెస్ట్ అడ్వైసర్ మోహన్ పరిగెన్ పాల్గొన్నారు.

## అభివృద్ధి మండలి సమావేశంలో రాజవొమ్మంగి మండల సమస్యలు తెలిపిన ఎంపిపి గోము వెంకటలక్ష్మి




రాజవొమ్మంగి, ఏప్రిల్ 8 జనం రిపోర్టర్:పాడేరు జిల్లా కేంద్రంలో మంగళవారం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి మండలి సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో రాజవొమ్మంగి మండల ఎంపిపి గోము వెంకటలక్ష్మి పాల్గొన్నారు ఈ సమావేశంలో ఆమె మండలంలోని నేషనల్ హైవే లో ఇండ్లు,పొలాలు పోయిన వారికి నష్టపరిహారం చెల్లించాలని,వడగల్లు వానతో నష్టపోయిన జీడిమామిడి, మామిడి తోటల రైతులను ఆదుకోవాలని,కొండ పోడుల్లో జీడిమామిడి తోటలు కాలిపోయిన రైతులను ఆదుకోవాలని,మండలంలోని పలు టూరిజం ప్లేస్ ను అభివృద్ధి చేయాలని ఆమె జిల్లా కలెక్టర్ వారిని కోరారు అనంతరం సమావేశం హాల్లో కలెక్టర్ దినేష్ కుమార్ అధ్యక్షతన ఎంపిపి గోము వెంకటలక్ష్మి ని దుస్సాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ఎంపి తనూజ రాణి,కలెక్టర్ కార్యాలయం సిబ్బంది తదితరులు ఉన్నారు

## తాసిల్దార్ శ్రీనివాసరావును కలిసిన రామకృష్ణ



నిజాం పట్నం (జనం రిపోర్టర్) :నిజాంపట్నం ఇంచార్జ్ తహసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా కలిసిన టిడిపి సీనియర్ నాయకులు అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ నిజాంపట్నం బోటు యూనియన్ వైస్ ప్రెసిడెంట్ నరసింహమూర్తిగ నిజాంపట్నం సామాజిక వైద్యశాల డైరెక్టర్ ఇమ్రాన్ ఖాన్ గారు దాసరి బిక్షాలు ఖుషి మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేత



రాజవొమ్మంగి,రంపచోడవరం ఏప్రిల్ 8 జనం రిపోర్టర్: అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ పరిధిలోని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఎస్సీ మాదిగ కులస్తులకు ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలు వర్తించేలాగా కృషి చేసి,మాదిగ కులస్తులను న్యాయం చేయాలని ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి కార్యాలయంలో ఆమెకు వినతి పత్రాన్ని అందించారు. నియోజకవర్గంలో మాదిగల సమస్య ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఆమెను కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉత్తర కోస్తా జిల్లాల ఇన్చార్జి ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు,రాష్ట్ర కార్యదర్శి ఎన్ చిన్నబాబు,మోర్తా బుజ్జిబాబు,విష్ణుమూర్తి, వేమగిరి అర్జున్,ఎం వెంకన్న బాబు మాదిగ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అమరావతిని గ్లోబల్ మెడికల్ కేంద్రంగా మార్చాలి




అమరావతి: ఐదేళ్లలో ఆసుపత్రులకు వచ్చిన డేటా ఆధారంగా..ఏ జిల్లాల్లో ఏ వ్యాధి ఎక్కువ అనే లిస్ట్ సిద్ధం చేశామని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. అమరావతిని గ్లోబల్ మెడికల్ కేంద్రంగా మార్చాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఎస్సీడి సర్వే 2.0 జరిగిందని, ఇప్పుడు 3.0 జరుగుతోందని చెప్పారు. 8 లక్షల మంది బిపి, షుగర్ బాధితులు చికిత్స తీసుకోవడం లేదని, షుగర్ వ్యాధి స్త్రీలు, పురుషులకు సమానంగా వస్తుందని అన్నారు. ఆహారపు అలవాట్ల వల్లే షుగర్ ఎక్కువగా వస్తుందని, మగవారికి హైపర్ టెన్షన్ తక్కువ.. ఆడవాళ్లకు ఎక్కువని తెలియజేశారు. మహిళలు ఎక్కువ స్ట్రెస్ తీసుకుంటున్నారని అన్నారు. ఎక్కడ రైస్ ఎక్కువ తింటారో అక్కడ డయాబెటిక్ ఉందని, వెనుకబడిన జిల్లాల్లో డయాబెటిక్ తక్కువగా ఉందని వెల్లడించారు. ఆడవాళ్లలో గుండె సంబంధిత వ్యాధులు తక్కువని, లివర్ వ్యాధులు పురుషుల్లో ఎక్కువ.. అందుకు కారణం లిక్కర్ అని తెలిపారు. ఎపిలో మన్యం జిల్లాలో వ్యాధులు తక్కువగా ఉన్నాయని.. మంచి వాతావరణం, సాంప్రదాయ ఆహారం అందుకు కారణమని చెప్పారు. వైద్యారోగ్య శాఖలో పలు ప్రయోగాలు చేస్తున్నామని, 19, 264 కోట్లు వైద్యారోగ్యశాఖలో ఖర్చు చేస్తున్నామని పేర్కొన్నారు. ఆసుపత్రుల్లో రూమ్ ఛార్జీలు ఎక్కువ అవుతున్నాయని, అందుకే ఓ వినూత్నమైన ప్రయోగం చేస్తున్నామని చంద్రబాబు స్పష్టం చేశారు.

## అందులో ఉన్నది ఫేక్ కాదు నిజమే..
## బిఆర్ఎస్ నేత సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్: హెచ్ సియు భూముల విషయంలో ఫేక్ వీడియోలు క్రియేట్ చేసి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారని బిఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ కు గచ్చి బౌలి పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా మన్నె క్రిశాంక్ మీడియాతో మాట్లాడారు. తాము విడుదల చేసి వీడియోలలో ఎక్కడా కూడా ఎఐని వాడలేదని, హెచ్ సియు భూముల విషయంలో విడుదల చేసిన వీడియోలు, ఫొటోలు నిజమేనని క్రిశాంక్ స్పష్టం చేశారు. జింకలు రోడ్ల మీద తిరగడం, స్థానికులు ఇళ్లలోకి వెళ్లే వీడియోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న నేపథ్యంలో అక్కడ జింకలు లేవు నక్కలు ఉన్నాయని అన్నారని, ఎవరూ వెళ్లకుండా ఆంక్షలు పెట్టడంతో ప్రభుత్వం భయపడుతుందనేది అర్థమవుతుందని ఎద్దేవా చేశారు. ఎఐతో వీడియోలు క్రియేట్ చేశామనడం పచ్చి అబద్ధమని, ఎఐ గురించే మాట్లాడే అర్హత కాంగ్రెస్ కు లేదని క్రిశాంక్ చురకలంటించారు. కాంగ్రెస్ ప్రభుత్వమే రూ.20 వేలు ఇచ్చి సామాజిక మాధ్యమాల్లో రీల్స్ చేయిస్తున్నారని ఆరోపణలు చేశారు. హెచ్ సియు భూముల విషయంలో విధ్యార్థులు ఆందోళనకు దిగడంతో వారిపై పోలీసుల లాఠీ ఛార్జ్ చేసి విషయం తెలిసిందే. సుప్రీం కోర్టు హెచ్ సియు భూముల విషయంలో తెలంగాణ ప్రభుత్వం ముందుకు వెళ్లవద్దని హెచ్చరించిన విషయం విధితమే.

## వివిప్యాట్ స్లిప్పుల మ్యాన్యువల్ లెక్కింపు పిటిషన్‌ను
## తోసిపుచ్చిన సుప్రీంకోర్టు





న్యూఢిల్లీ : ఎన్నికల సమయంలో వివిప్యాట్ స్లిప్పులను 100 శాతం మాన్యువల్ లెక్కింపు ఉండేలా చూడాలన్న పిటిషన్‌ను సుప్రీంకోర్టు సోమవారం తోసిపుచ్చింది. గతేడాది ఆగస్టు 12న ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకోవడానికి ఎటువంటి కారణం కనిపించడం లేదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కె.వి.విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. స్పెషల్ లీవ్ పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు సిజెఐ పేర్కొన్నారు. తన నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం గతంలో ఇటువంటి అంశాలపై తీర్పునిచ్చిందని, పదేపదే ప్రస్తావించడం సరికాదని సిజెఐ తెలిపారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఇవిఎం) డేటాను వివిప్యాట్ రికార్డులతో 100 శాతం సరిపోల్చాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను తోసిపుచ్చుతూ.. ఇవిఎంలు సురక్షితమైనవని స్పష్టం చేసింది. వివిప్యాట్ స్లిప్పులను ఎలక్ట్రానిక్ కౌంటింగ్‌కు బదులుగా మాన్యువల్‌గా లెక్కించాలని భారత ఎన్నికల సంఘాన్ని (ఇసిఐ) ఆదేశించాలని కోరుతూ హన్స్ రాజ్ ఈ పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే.

## మోడీ 'స్వీయ గాయాలతో'నే నష్టాల్లో స్టాక్ మార్కెట్లు



న్యూఢిల్లీ : ప్రధాని మోడీ 'స్వీయ గాయాలతో'నే స్టాక్ మార్కెట్లు నష్టాల్లో కూరుకుపోయాయని కాంగ్రెస్ సీనియర్ నేత, కమ్యూనికేషన్ ప్రతినిధి జైరాం రమేష్ మండిపడ్డారు. ప్రధాని మోడీ, అమెరికా అధ్యక్షులు ట్రంప్ ఇద్దరూ కూడా తమ ఆర్థిక వ్యవస్థలకు "స్వయంగా గాయాలను కలిగించడం"లో సిద్ధహస్తులని ఎద్దేవా చేశారు. టారిఫ్‌లకు అనుగుణంగానే మార్కెట్లు నష్టాల బాట పట్టడంలో ఆశ్చర్యం లేదని ఎక్స్‌లో పేర్కొన్నారు. " ప్రధాని మోడీ మరియు ట్రంప్ తమను తాము మంచి స్నేహితులుగా అభివర్ణించుకోవడంలో ఆశ్చర్యం లేదు. ఇద్దరూ తమ ఆర్థికవ్యవస్థలకు స్వయంగా గాయాలు చేసుకోవడంలో నిపుణులు. 2016 , నవంబర్ 8 నోట్ల రద్దు, 2025 ఏప్రిల్ 2 ప్రతీకార సుంకాలు వాటికి ఉదాహరణలు. ఆ టారిఫ్‌లకు అనుగుణంగానే మార్కెట్లు నష్టాల్లో కూరుకుపోతున్నాయి" అని పోస్ట్‌లో పేర్కొన్నారు. ట్రంప్ టారిఫోన్మాదంతో ప్రపంచ వాణిజ్యయుద్ధం, అమెరికా మాంద్యం భయాలతో భారత షేర్లు సోమవారం కుప్పకూలాయి. సోమవారం పారంభ ట్రేడింగ్‌లో సెన్సెక్స్, నిఫ్టీలు శాతం క్షీణించాయి. సెన్సెక్స్ 3,939.68 పాయింట్లు క్షీణించి రూ.71,425.01లుగా ముగిసింది. నిఫ్టీ 1,160.8 పాయింట్లు క్షీణించి రూ.21,743.65గా ముగిసింది.

# చెట్లు కుములుతున్న దృశ్యం



నగరం అప్పుడప్పుడే మేలుకుంటున్న వేళ డాబా మీదికి వెళ్ళి చూడండి: ఎప్పుడు మేలుకున్నాయో తెలియదు, ఎలా వచ్చాయో తెలియదు, చుట్టూ ఉన్న పెద్ద పెద్ద చెట్ల మీద, చిన్న చిన్న మొక్కల మీద, ఎక్కడబడితే అక్కడ చిన్నాపెద్దా పక్షులు, రంగురంగుల బుల్లి బుల్లి పిట్టలు! అవి నిర్విరామంగా కిచకిచల ధ్వనులు చేస్తూనే ఉంటాయి. అవి వాటితో అవి మాట్లాడుకోవడంబీ ఒకరి ఉల్లాసాన్ని ఒకరు పంచుకోవడంబీ కొమ్మమీంచి కొమ్మకు, ఆకుమీంచి ఆకుకు గెంతుతాయి,మందారపుష్పాల మెత్తని కేసరకాండాన్ని పట్టుకుని ఊగుతాయి. అది వాటి క్రీడావినోదం. అది కూడా కాసేపే! ఉషఃకాలపు పిల్లగాలులు చల్లచల్లగా వీస్తున్నప్పుడు, సూర్యుడు పూర్తిగా పొడుచుకు రానప్పుడు, పరిసరాలు వేడెక్కనప్పుడు, మరీముఖ్యంగా మానవ సంచారం మొదలవనప్పుడు! ఆ తర్వాత అవి అదృశ్యం! ఎక్కడికెడతాయో తెలియదు, రోజంతా ఎక్కడుంటాయో తెలియదు! వాటి గురించి ఎప్పుడైనా క్షణకాలం ఆలోచించి చూడండి, అప్పుడేమనిపిస్తుంది? బహుశా, ఎప్పుడో వేల సంవత్సరాల క్రితం మానవ ధూర్తరాష్ట్రులతో ఆడిన జూదంలో ఓడిపోయి జనారణ్యంగా మారిన తమదైన అరణ్యంలోనే అజ్ఞాతవాసం చేస్తున్న పాండవుల అనంత సంతతి కాదుకదా అనిపిస్తుంది. అవి రోజూ పొద్దుటే కాసేపు తమ కొమ్మల మీద, తమ ఆకుల మధ్య ఇంద్రధనువుల్ని ఆవిష్కరిస్తూ కోలాహలంగా తిరుగుతూ ఉంటే ఆ చెట్లకెంత సంబరం! ఆ చెట్లూ, పిట్టలూ ప్రకృతి చరిత్ర పుటల్లోని తమ గురించిన అధ్యాయాలను మనిషి నిర్దాక్షిణ్యంగా చెరిపేసి పూర్తిగా సొంత అధ్యాయాలతో నింపేసుకున్న తర్వాత, కేవలం ప్రాచీన స్మృతులుగా మారిన తమ అనుబంధం గురించిన ఊసులు ఆ కాసేపూ నెమరేసుకుంటాయి కాబోలు! పక్షులతో పోల్చితే చెట్ల పరిస్థితి మరీ ఘోరం. అవి ఎగరనూ లేవు, ఆపైన వాటివి భారీకాయాలు కనుక అజ్ఞాతవాసయోగం కూడా వాటికి లేదు. తమ కొమ్మల మీద, తమ వేళ్ళ మీద మనిషి గొడ్డలి వేటు ఏ క్షణంలో పడుతుందో నన్న నిత్యభయగ్రస్త జీవితాన్ని నిలువు కాళ్ళమీద గడపక తప్పదు. చెట్లు కూలుతున్న దృశ్యం గురించి, రాక్షసుని వెన్నెముకపై ప్రతిష్ఠించిన నగరం గురించి, నగరంలో మనిషి కంటక శరీరుడిగా మారడం గురించి, సర్వత్రా వినిపించే కఠోర శబ్దాలు,ధ్వంసక్రీడ, దగ్ధక్రీడల గురించి, పూల చెట్లు విలపించడం గురించి, నిద్రలో నడుస్తున్న మనిషి నెత్తుటి మడుగును దాటలేడని చెప్పి అవి శపించడం గురించి-కవి అజంతా రాస్తాడు. అవును, నిజమే, నిద్రలో నడుస్తున్న మనిషి ప్రకృతిలోని సమస్త జీవజాలం మనుగడనూ నెత్తుటి మడుగు చేశాడు, తను సృష్టించిన ఆ మడుగును తను కూడా దాటలేని పరిస్థితిని తెచ్చుకుంటూనే ఉన్నాడు. ఒకప్పుడంతా అడవేనన్న సంగతి మరచిపోయి, నగరమే నిత్యమూ, సత్యమనే భ్రమలో పడిపోయాడు. చెట్లను కూల్చడం, వాటిని ఆశ్రయించుకున్న జీవజాలానికి నిలువనీడ లేకుండా చేయడమే అభివృద్ధి అని నిర్వచించుకుంటున్నాడు. తను కూడా భాగమైన ప్రకృతికి దూరమై ఒంటరివాడై పోతున్నాడు. అంతా తన ప్రయోజకత్వం, తానే భువికధినాథుడినని విర్రవీగుతున్నాడు. తను నెత్తిన మోసే తన పౌరాణిక, ఇతిహాస వారసత్వం నుంచి కూడా మనిషి పాఠాలు నేర్చుకోవడం లేదు. ఎగిరే పర్వతాల గురించి, మానవరూపం ధరించి మాట్లాడే నదుల గురించి, మాట్లాడే పక్షులు, జంతువుల గురించి అవి చెబుతాయి. అది, నువ్వు కూడా ప్రకృతిలో భాగమే సుమా అని గుర్తుచేయడంబీ ప్రకృతిలో ఏ జీవీ ఎక్కువా కాదు, తక్కువా కాదు, అన్నింటికీ జీవించే హక్కు ఉందని చెప్పడం! అడవులకు, అక్కడి సమస్త పాణులకు రక్షణ కల్పించవలసిన అవసరం గురించి అర్థశాస్త్రం చెబుతుందిబీ అడవులూ, వాటిని ఆశ్రయించుకుని బతికే జీవులూ రాజ్యంలో భాగం కాని, స్వతంత్ర అస్తిత్వాలన్న సంగతిని ఆనాటి రాజుల వివేకం చెబుతుంది. ప్రాకృతికమైన పూర్తి అవగాహనతో పూర్వులు గీసిన ఈ లక్ష్మణ రేఖలన్నీ ఏమైపోయాయి? అడవిపై విచక్షణా రహితమైన రాజ్యపు రాబందు రెక్క పరచిందెవరు?! సమకాలీన శాస్త్రవిజ్ఞాన పాఠాలు కూడా మనిషి తలకెక్కడం లేదుబీ ఈ విశ్వమూ, భూమీ,అందులోని ప్రకృతీ తమవైన ప్రణాళికను, తమవైన కేలండర్‌ను అనుసరిస్తాయనీ, మనిషి ప్రణాళికలనూ, కేలండర్‌నూ అవి ఏ క్షణంలోనైనా కుప్పకూల్చగలవనే ఎరుక లేదు. వందల కోట్ల సంవత్సరాల భూమి చరిత్రలో ఎన్నో మంచుయుగాలు దొర్లాయి. భూకంపాలు, వరదలు, అగ్నిపర్వత విస్ఫోటాలు జీవి మనుగడను ఎన్నో మలుపులు తిప్పాయి. ఎంతో చరిత్రను తిరగరాశాయి. జీవపరిణామం ఎన్నో మార్పులు చెందింది. మానవ పరిణామంలో ఇప్పుడు చూస్తున్నదే తుది అంకం కాదు, మరిన్ని అంకాలకు అవకాశముందని జన్యుశాస్త్రజ్ఞులు హెచ్చరిక. మరి జంతువులు సహా ఇతర జీవజాలం సంగతేమిటి? మనిషిలోలానే వాటిలో కూడా ఏదైనా ఉత్పరివర్తన జరిగి అవి మనిషి స్థానాన్ని ఆక్రమిస్తే?! అది ప్రస్తుతానికి విపరీత ఊహలా అనిపించవచ్చు, కానీ ప్రకృతి గర్భంలో ఏ రహస్యాలు దాగున్నాయో ఎవరికి తెలుసు? కనుక మనిషి నేర్చుకోవలసింది వినమ్రత! ప్రకృతిపట్లా, అందులోని చరాచరాలన్నిటిపట్లా సమభావం, సమరసభావం!! పగబట్టి తిరగబడే ప్రకృతి ముందు తను పిపీలకమన్న ఆత్మజ్ఞానం!!

# ఇకనైనా బుద్ధొస్తుందా




ఇళ్ళ కూల్చివేతపై భారత సర్వోన్నత న్యాయస్థానం ఈనెల 1వ తేదీన ఇచ్చిన తీర్పు ఉత్తరప్రదేశ్‌లోని బుల్డోజింగ్ ప్రభుత్వానికి గట్టి చెంపదెబ్బ. ప్రయాగరాజ్‌లో ఇళ్ళ కూల్చివేత బాధితులకు ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున నష్టపరిహారం ఆరు వారాల్లో చెల్లించాలని సుప్రీంకోర్టు ఆదేశించటం మంచి పరిణామం. "ఈ దేశంలో చట్టాలు, నియమ నిబంధనలు ఉన్నాయి. వాటిని కాలదన్ని కూల్చివేతలకు పాల్పడడం అమానవీయం. నివాస గృహాలను కూల్చివేయడం ఒక ఫ్యాషన్‌గా మారకూడదు." అని జస్టిస్ అభయ్ ఓక్, జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ధర్మాసనం చీవాట్లు పెట్టింది. యోగి ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఇలా తలంటడం ఇదే మొదటిసారి కాదుబీ బుల్డోజింగ్ అన్యాయాన్ని తలకెత్తుకున్న ప్రతిసారీ మొట్టికాయలు వేస్తూనే ఉంది. అయినా, బుద్ధి తెచ్చుకోని బిజెపి ప్రభుత్వం అదే అనాగరిక ధోరణిని తమ పార్టీ ఏలుబడిలో ఉన్న ఇతర రాష్ట్రాలకూ పాకించింది. దీనిపై గతంలో సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రాథమిక హక్కులకు విఘాతం కలిగించే ప్రతీకార ధోరణికి స్వస్తి చెప్పాలని, అధికారులే న్యాయమూర్తుల పాత్ర పోషించటం సరైంది కాదని స్పష్టం చేసింది. అక్రమ నిర్మాణాల పట్ల వ్యవహరించాల్సిన విధివిధానాలను కూడా ప్రకటించి, అవి దేశం మొత్తానికి వర్తిస్తాయని చెప్పింది. బిజెపి పాలకులు వాటిని బేఖాతరు చేసి, ఇష్టారాజ్యంగా వ్యవహరించటం దారుణం. ఉత్తరప్రదేశ్‌లో యోగీ ఆదిత్యనాథ్ నేతృత్వాన ఉన్న కాషాయ ప్రభుత్వం తొలుత ఈ బుల్డోజింగ్ విధ్వంసానికి తెర లేపింది. రాజకీయ భిన్నాభిప్రాయం కలిగి ఉన్నవారిపైనా, తమకు వ్యతిరేకంగా నిరసనలు వ్యక్తం చేసిన వారిపైనా బుల్డోజర్‌ను ఒక అధికారిక ఆయుధంగా మార్చుకుంది. 'మీ ఇళ్లపైకి బుల్డోజర్లు పంపిస్తాం.. జాగ్రత్త!' అని పలువురు బిజెపి నాయకులు నిరసనకారులను బెదిరించటం రివాజుగా మారిపోయింది! ముఖ్యంగా ఒక మతాన్ని లక్ష్యంగా పెట్టుకొని కూల్చివేతల దుర్మార్గం ఉత్తరప్రదేశ్, హర్యానా, ఢిల్లీ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, త్రిపుర, అస్సాం, మహారాష్ట్ర తదితర బిజెపి పాలిత రాష్ట్రాల్లో కొనసాగుతోంది. 2021లో ప్రయాగరాజ్‌లో అతీక్ అహ్మద్ అనే గ్యాంగ్‌స్టర్‌ని ఎన్‌కౌంటర్ చేశారు. తరువాత అతడి ఆక్రమిత ఆస్తులంటూ ఒక స్థలంలో ఉన్న ఇళ్లను ఏకపక్షంగా బుల్డోజర్లతో కూల్చేశారు. బాధితులు అలహాబాద్ హైకోర్టును ఆశ్రయిస్తే, కూల్చివేత సరైందేనంటూ బుల్డోజింగ్‌ని సమర్థించింది. దీంతో, వారు సుప్రీంకోర్టు మెట్లెక్కారు. అక్కడి ధర్మాసనం కేసును సాకల్యంగా విచారించి, బాధితులకు బాసటగా నిలిచింది. చట్టవ్యతిరేకమైన, రాజ్యాంగ విరుద్ధమైన బుల్డోజింగ్‌ని ఒక సంస్కృతిగా మార్చే ప్రయత్నం చేస్తోంది బిజెపి.కండ కావరంతో బాధితులకు నిలువ నీడ లేకుండా చేయడమే కాదుబీ తన పరివార శక్తులతో ఆ బాధితులకు వ్యతిరేకంగా ద్వేషాన్ని రెచ్చగొడుతోంది. ఈ నీచ రాజకీయాన్ని విమర్శిస్తూ అనేక ప్రజాస్వామిక సంస్థలూ, పార్టీలూ నిరసన గళం వినిపిస్తున్నాయి. పార్లమెంటులో సిపిఎం సభ్యులూ, ఇతరులూ గట్టిగా మాట్లాడారు. అయినా, బిజెపి తన కక్షపూరిత విధానాన్ని వదులుకోలేదు. ఎన్ఆర్‌సి - సిఎఎ నిరసనల్లో పాల్గొన్న వారిని, వివిధ సందర్భాల్లో పాలకపక్షానికి వ్యతిరేకంగా ర్యాలీలు జరిపిన వారిని లక్ష్యంగా పెట్టుకొని వారి నివాసాలను కూల్చివేసింది. ఇటీవల స్టాండింగ్ కమెడియన్ కునాల్ కమ్రాపైనా కాషాయ శక్తులు ఇలాగే విరుచుకుపడ్డాయి. ఆయన కార్యక్రమాలు నిర్వహించే ముంబైలోని స్టూడియోను కూల్చివేశారు. అదే రాష్ట్రంలో ఫిబ్రవరి 23న ఒక బాలుడు తన ఇంట్లో క్రికెట్ మ్యాచ్ చూస్తూ, పాకిస్తాన్ అనుకూల నినాదాలు చేశాడంటూ స్థానికులు ఆరోపిస్తే, ఆగమేఘాల మీద ఆ బాలుడి తల్లిదండ్రులను పోలీసులు అరెస్టు చేశారు. వారు కస్టడీలో ఉండగానే, వారి ఇంటిని, దుకాణాన్ని కూల్చేశారు. నేరారోపణ, నిరూపణ, శిక్ష నిర్ధారణ వంటివి ఒక క్రమపద్ధతిలో జరగాలని, నేరారోపణ చేసినవాళ్లే తీర్పును వెలువరించి, శిక్షలు అమలు చేయడం నేరం అవుతుందని గత నవంబరులోనే సుప్రీంకోర్టు ధర్మాసనం హెచ్చరించింది. దానికి అనుగుణంగానే తాజాగా తీర్పును వెలువరించటం హర్షణీయం. భావోద్వేగాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందటమే లక్ష్యంగా బరి తెగిస్తున్న బుల్డోజింగ్ పాలకులకు ఈ తీర్పు కనువిప్పు కావాలి.

# వక్ఫ్ బిల్లు వ్యతిరేకించాలి




ప్రతిపక్షాల తీవ్ర ప్రతిఘటనల నడుమ వక్ఫ్ చట్టానికి సమూల సవరణలు చేసే బిల్లు పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందింది. రాజ్యాంగాన్ని, ముస్లిం మైనార్టీల హక్కులను, మత స్వేచ్ఛను ఈ బిల్లు హరిస్తుందని లౌకిక, ప్రజాస్వామ్యవాదులు, ముస్లిం సమాజం వెలిబుచ్చిన అభ్యంతరాలను, ఆందోళనలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బుల్డోజ్ చేసి మరీ బిల్లును ఆమోదింపజేసుకుంది. లోక్‌సభలో, రాజ్యసభలో బుధ, గురువారాల్లో సుదీర్ఘ చర్చకు ప్రభుత్వం అవకాశం కల్పించడం నటన తప్ప సభ్యుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోడానికి కాదని కేంద్ర మంత్రుల వాలకం చూస్తే అర్థమవుతుంది. బిల్లును ప్రవేశపెడుతూ మైనార్టీల వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు చేసిన వ్యాఖ్యలు మరీ జుగుప్సాకరంగా ఉన్నాయి. పార్లమెంట్ సైతం వక్ఫ్ ఆస్తి అయ్యే ప్రమాదం నుంచి రక్షించామని రెచ్చగొట్టారు. వివాదాస్పద వక్ఫ్‌బిల్లు ఆమోదానికి బిజెపి పాత్ర ఎంత ఉందో, మెజార్టీ లేని మోడీ ప్రభుత్వానికి భుజం కాసిన ఎన్‌డిఎ భాగస్వామ్య పార్టీలదీ అంతే పాత్ర ఉంది. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్‌లో అధికార కూటమికి నాయకత్వం వహిస్తున్న టిడిపి, జనసేన, బీహార్ అధికార పార్టీ జెడియు సహాయంతోనే మోడీ ప్రభుత్వం మనగలుగుతోంది. ఆ పార్టీలు బిల్లుకు సంపూర్ణ మద్దతు తెలిపాయి. చట్టం వచ్చాక ముస్లిం హక్కులకు వాటిల్లే అన్యాయాలు, నష్టాలకు బిజెపి పల్లకి మోస్తున్న ఆయా పార్టీలే బాధ్యత వహించాల్సి ఉంటుంది. వక్ఫ్ చట్ట సవరణల బిల్లు మోడీ సర్కారు కేంద్రంలో మూడవ తడవ వచ్చీ రాగానే గతేడాది ఆగస్టులో లోక్‌సభలో ప్రవేశపెట్టింది. విపక్షాలతోపాటు ఎన్‌డిఎలోని కొన్ని పార్టీలు, ఎన్‌డిఎకు సన్నిహితంగా ఉండే పార్టీలు సైతం వ్యతిరేకించాయి. దాంతో బిల్లుపై విస్తృత స్థాయి చర్చల నిమిత్తం జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి)కి ప్రభుత్వం అప్పగించింది. జెపిసి నిర్వహించిన సమావేశాలు మొక్కుబడిగానే సాగాయి. బిజెపికే చెందిన జెపిసి ఛైర్మన్ జగదాంబికాపాల్ ప్రతిపక్షాలు, ముస్లిం సంఘాలు, సంస్థల అభిప్రాయాలను సరిగ్గా వినిపించుకోలేదన్న విమర్శలు వచ్చాయి. దాంతో జెపిసి తుది నివేదిక ఏ విధంగా ఉంటుందో తెలిసిపోయింది. కాగా బిల్లులోని పలు అంశాలు ముస్లిం ప్రజల ఆస్తులను కొల్లగొట్టేవిగా ఉన్నాయి. వక్ఫ్ చట్టంలోని సెక్షన్ 40 రద్దు వలన వక్ఫ్ తన ఆస్తులపై అధికారాన్ని, నియంత్రణను కోల్పోతుంది. సునాయాసంగా వక్ఫ్ ఆస్తులను స్వాధీనపర్చుకొనే కుట్రలెన్నో బిల్లులో కనిపిస్తాయి. రాజ్యాంగంలోని 25,29,30 ఆర్టికల్స్‌కు, ఇతర నిబంధనలకు విరుద్ధమైన బిల్లు అయినందునే సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. హిందూత్వ ఎజెండాలో భాగమే వక్ఫ్ బిల్లనడంలో ఎలాంటి శషభిషలూ అక్కర్లేదు. బిజెపి, సంఫ్న్ పరివార్‌ల లవ్‌జిహాద్, ఘర్‌వాపసీ, ఏకరూప పౌరస్మృతి, మసీదుల తివిధ్వంసం, మూక దాడులకు కొనసాగింపుగానే వక్ఫ్ బిల్లును చూడాలి. బిల్లులోని కొన్ని సవరణలు మత విద్వేషాలను రాజేసేవిగా ఉన్నాయి. వక్ఫ్ బోర్డులలో ఇతర మతస్తుల నియామకానికి అవకాశం కల్పించే సవరణ మత విభజనకు ఉద్దేశించినదే. వక్ఫ్ స్థలాలపై యాజమాన్యాన్ని నిరూపించుకునే విషయంలో ఐదేళ్లుగా ముస్లిం మతాన్ని ఆచరిస్తున్నట్లు అధీకృతంగా తెలపాలి. ఈ నిబంధన ముస్లింలను వేధింపులకు గురి చేస్తుంది. అచ్చం సిఎఎ చట్టాన్ని తలపిస్తుంది. వక్ఫ్ విద్యా సంస్థలు, ఆస్పత్రులు,




వృత్తి పరమైన శిక్షణా సంస్థల అక్రమ స్వాధీనానికి, జప్తునకు వక్ఫ్ బిల్లు తప్ప వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు, అభివృద్ధికి ఎంత మాత్రం కాదు. ఒక పథకం ప్రకారం ముస్లింల ధార్మిక, సామాజిక, సాంస్కృతిక సంస్థలపై దాడి చేస్తుంది. ఒకసారి వక్ఫ్ చేసిన ఆస్తులు వక్ఫ్ ఆస్తులుగానే ఉంటాయి, వాటిని మార్చే అధికారం ఎవ్వరికీ లేదు అని గతంలో సుప్రీం కోర్టు తీర్పు చెప్పింది. సుప్రీం తీర్పునకు భిన్నంగా మోడీ సర్కారు బిల్లు తెచ్చింది. రాజ్యాంగ విరుద్ధంగా ఉన్న బిల్లుపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని పలు పార్టీలు, సంఘాలు ప్రకటించాయి. కోర్టు తీర్పు వచ్చే వరకు వేచి చూడకుండా లౌకిక, ప్రజాతంత్ర వాదులు, పార్టీలు బిల్లును ఏకోన్ముఖంగా వ్యతిరేకించాలి. ఉపసంహరించుకునేలా మోడీ ప్రభుత్వ మెడలు వంచాలి.

## ఎన్ఎస్‌యుఐ చేపట్టిన పలాయన్ రోకో.. నౌకరి దో' ర్యాలీలో పాల్గొన్న రాహుల్



బెగెసరాయ్ (బీహార్) : కాంగ్రెస్ విద్యార్థి విభాగం (ఎన్ఎస్‌యుఐ) బీహార్‌లోని బెగుసరారులో 'పలాయన్ రోకో.. నౌకరి దో (వలసలు ఆపండి.. ఉద్యోగాలు ఇవ్వండి)' అనే ర్యాలీ చేపట్టింది. ఎన్ఎస్‌యుఐ జాతీయ ఇన్‌ఛార్జ్ కన్హయ్య కుమార్ నేతృత్వంలో జరుగుతున్న ఈ ర్యాలీలో లోక్‌సభ ప్రతిపక్షనేత, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈ ర్యాలీ సందర్భంగా పాట్నాలో జరుగుతున్న బహిరంగ సభలో రాహుల్ ప్రసంగించనున్నారు. కాగా, పలాయన్ రోకో.. నౌకరి దో ప్రచారంలో తాను పాల్గొనబోతున్నానని రాహుల్ ఆదివారం సోషల్ మీడియాలో వెల్లడించారు. బీహార్ యువత స్ఫూర్తిని, వారి కష్టాలను ప్రపంచానికి తెలియజేయడానికే ఈ ప్రచారం ముఖ్య లక్ష్యమని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. బీహార్ ప్రభుత్వం ఆ రాష్ట్ర యువతకు ఉపాధి కల్పించడం లేదు. ఈ అంశాన్నే హైలెట్ చేస్తూ.. కాంగ్రెస్ స్టూడెంట్స్ విభాగం ఎన్ఎస్‌యుఐ ర్యాలీ చేపట్టింది. రాష్ట్రంలో తాండవిస్తున్న నిరుద్యోగాన్ని ఈ ఏడాది చివరలో జరగనున్న ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ హైలెట్ చేయనుంది.

## జమ్ముకాశ్మీర్ అసెంబ్లీలో గందరగోళం .. వక్ఫ్ బిల్లు కాపీలను చింపేసిన ఎన్‌సి ఎమ్మెల్యేలు



జమ్ము : వక్ఫ్ సవరణ బిల్లుపై జమ్ముకాశ్మీర్ అసెంబ్లీలో సోమవారం గందరగోళం నెలకొంది. ఈ బిల్లు అమలును వ్యతిరేకిస్తూ నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సి)తో పాటు ప్రతిపక్షాల సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. ఈ బిల్లుపై తమ వాయిదా తీర్మానాన్ని స్పీకర్ అబ్దుల్ రహీం రాథర్ తిరస్కరించడంపై ఆందోళన వ్యక్తం చేశారు. అసెంబ్లీ ప్రారంభం కాగానే.. వక్ఫ్ చట్టంలో ఇటీవల చేసిన సవరణలు, వాటి పర్యవసానాలపై చర్చ చేపట్టాలని ప్రతిపక్ష ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. ఎన్‌సి ఎమ్మెల్యే తన్వీర్ సాధిక్ వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అయితే సుప్రీంకోర్టులో ఉన్నందున, సబ్‌జ్యుడీస్ (విచారణ)లో ఉన్నందున, ఆ కాపీ తన వద్ద కూడా ఉన్నందున ఈ అంశాన్ని వాయిదా తీర్మానం కింద చర్చించలేమని స్పీకర్ తిరస్కరించారు. దీంతో వెల్‌లోకి దూసుకువెళ్లేందుకు యత్నించిన సభ్యులను మార్షల్స్ అడ్డుకున్నారు. వక్ఫ్ బిల్లును రద్దు చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కొందరు ఎన్‌సి ఎమ్మెల్యేలు వక్ఫ్ సవరణ బిల్లు కాపీలను చించివేశారు. ఇది రాజ్యాంగ, ప్రజాస్వామ్య, చట్ట నిబంధనల ఉల్లంఘన అని కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇర్ఫాన్ హఫీజ్ లోన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ విశ్వాసాలను పరిగణనలోకి తీసుకోలేదని, తమ అభిప్రాయాలను గౌరవించాల్సి వుందని అన్నారు. స్పీకర్ చట్టపాలన, సమాఖ్యవాదం, లౌకిక వాదాన్ని పూర్తిగా ఉల్లంఘిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రతిపక్ష పిడిపి సభ్యులు సైతం నిరసనలో పాల్గన్నారు. ఆర్టికల్ 370, సిఎఎ సబ్‌జ్యుడీస్‌లో ఉన్నప్పుడు కూడా తీర్మానం ప్రవేశపెట్టామని పిడిపి నేత వహీద్ పారా పేర్కొన్నారు. పలు రాష్ట్రాలు తీర్మాలను ప్రవేశపెట్టాయని, వక్ఫ్ బిల్లుకి వ్యతిరేకంగా తమ నిరసనలను తెలియజేయాలనుకుంటున్నామని, అయితే స్పీకర్ తిరస్కరించారని మండిపడ్డారు. ఎన్‌సి ఫిక్స్‌డ్ మ్యాచ్ ఆడుతోందని దుయ్యబట్టారు. ఈ బిల్లుని వ్యతిరేకించకపోవడం ద్వారా జమ్ముకాశ్మీర్ ప్రభుత్వం కాశ్మీర్, ముస్లింల సమస్యలపై రాజీపడుతోందని స్పష్టమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఆరోగ్య వ్యవస్థను ఐసియుకి పంపిన మోడీ



న్యూఢిల్లీ : నేడు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం. ఈ సందర్భంగా మోడీ హయాంలో ఆరోగ్య వ్యవస్థ క్షీణించిందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం ఆరోగ్య వ్యవస్థను ఐసియుకి పంపిందని, దీంతో పౌరులపై వైద్య ఖర్చుల భారం విపరీతంగా పెరిగిపోతుందని ఆయన విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వీడియోను పోస్టు చేశారు. 'గత ఐదేళ్లలో వైద్య ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగిపోయింది. ప్రతి సంవత్సరం 14 శాతం దేశ వైద్య ద్రవ్యోల్బణం పెరిగి భయంకరమైన స్థాయికి చేరింది. ఈ ఏప్రిల్ నాటికి 900 నిత్యావసర మందుల ధరల పెరిగాయి. ఖరీదైన వైద్యం వల్ల ప్రతి సంవత్సరం 10 కోట్ల మంది భారతీయులు పేదరికంలో కూరుకుపోతున్నారని నీతి అయోగ్ నివేదిక చెబుతోంది. మెడికల్ గ్రేడ్ ఆక్సిజన్‌పై 12 శాతం జిఎస్‌టి, బ్యాండేజీలు, సర్జికల్ వస్తువులపై 12 శాతం జిఎస్‌టి, హాస్పిటల్ వీల్‌ఛైర్స్‌పై 18 శాతం జిఎస్‌టి, ఆసుపత్రుల్లో శానిటరీ నాప్‌కిన్‌లపై 18 శాతం జిఎస్‌టి, గుండె చికిత్సలకు 18 శాతం కేంద్రం జిఎస్‌టి విధిస్తోంది. దీంతో ఆసుపత్రి ఖర్చులు ఈ సంవత్సరంలో 11.3 శాతం పెరిగాయి. యాంజియోప్లాస్టి ఖర్చు రెట్టింపు యింది. ఇక కిడ్నీ మార్పిడి ఖర్చు మూడురెట్లు పెరిగింది. మోడీ ప్రభుత్వం ఆరోగ్య వస్తువులపై పన్నులు విధించడంతో వైద్య ఖర్చులు విపరీతంగా పెరిగిపోయి సాధారణ ప్రజలపై పెనుభారమవుతుంది.' అని ఖర్గే వీడియో పోస్టులో మోడీ ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. జాతీయ ఆరోగ్య విధానం 2017 ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం జిడిపిలో 2.5 శాతం మేర ఆరోగ్యంపై ఖర్చు చేసింది. అయితే ఇప్పుడు మోడీ ప్రభుత్వం 1.84 శాతం మాత్రమే ఖర్చు చేసిందని ఖర్గే విమర్శించారు. కేంద్ర బడ్జెట్ మొత్తం వ్యయంతో పోలిస్తే గత 5 సంవత్సరాలలో ఆరోగ్యం కోసం కేటాయించిన బడ్జెట్ 42 శాతం మేర తగ్గింది అని ఖర్గే ఆరోపించారు. మోడీ ప్రభుత్వం ఆరోగ్యం కోసం కేటాయించే బడ్జెట్‌లో కోతలు విధిస్తూ.. సాధారణ ప్రజలకు వైద్య ఖర్చుల్ని పెంచుతున్నారని ఖర్గే కామెంట్ చేశారు. మోడీ హయాంలో ఆరోగ్య వ్యవస్థ ఐసియుకి చేరిందని ఆయన తీవ్రంగా విమర్శించారు.

## గుజరాత్‌కు రెడ్ అలర్ట్ : ఐఎండి




న్యూఢిల్లీ : గుజరాత్‌లో ఎండలు మండిపోతున్నాయి. దీంతో సోమవారం భారత వాతావరణ శాఖ (ఐఎండి) రెడ్ అలర్ట్‌ను జారీ చేసింది. ఆదివారం గుజరాత్‌లో సౌరాష్ట్ర, కచ్ ప్రాంతాల్లో 44 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలోనే ఆ రాష్ట్రానికి ఐఎండి రెడ్ అలర్ట్ ప్రకటించింది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో రాబోయే రెండు రోజుల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండి అంచనా వేసింది. దీంతో ఢిల్లీకి నేడు ఐఎండి ఎల్లో అలర్ట్ ప్రకటించింది. కాగా, హిమాచల్ ప్రదేశ్, హర్యానా, చండీగఢ్, పంజాబ్, ఢిల్లీ పశ్చిమ ఉత్తరప్రదేశ్, మధ్యప్రపదేశ్, గుజరాత్, గోవా రాష్ట్రాల్లో రాబోయే రెండు రోజులు ఏప్రిల్ 8-9 తేదీల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండి అంచనా వేసింది. అలాగే ఢిల్లీ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, ఒడిశా రాష్ట్రాల్లోని 21 నగరాల్లో 42 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండి తెలిపింది. ఈ రాష్ట్రాల్లోనే కాకుండా.. బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో హీట్‌వేవ్ కొనసాగుతుంది. రాజస్థాన్‌లో కూడా ఎండలు మండుతున్నాయి. దీంతో ఏప్రిల్ 9-10 తేదీల్లో ఐఎండి ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

# కులాల లెక్కలు.. బిజెపికి చిక్కులు



కులాల వారీగా జనాభా లెక్కలను సేకరించాలని కాంగ్రెస్, ఇతర విపక్షాలు ఎప్పటి నుంచో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా చెవిటివాని ముందు శంఖంలా ఉంటోంది. మంగళవారం (ఏప్రిల్ 1) కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్షనాయకుడు మల్లికార్జున ఖర్గే ఈ అంశంపై సవివరంగా ప్రస్తావించారు. కులాల వారీగా జనగణన ఆలస్యం కారణంగా పెద్ద సంఖ్యలో ప్రజలు సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారని పేర్కొన్నారు. యుద్ధాలు, అత్యవసర పరిస్థితులు, ఇతర సంక్షోభాల సమయంలో కూడా జనాభా లెక్కల సేకరణ జరిగిందని, కానీ చరిత్రలో మొదటిసారిగా ప్రభుత్వం రికార్డు స్థాయి లో జనగణన నిర్వహించడంలో జాప్యం చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. దీన్ని నిర్వహించడానికి ప్రభుత్వం ఇష్టపడటం లేదని స్పష్టమవుతోందని విమర్శించారు. ఖర్గే చెప్పిన వివరాల ప్రకారం కేంద్ర ప్రభుత్వానికి కులాల ప్రాతిపదికపై జనాభా గణనపై విముఖత ఉన్నట్టు తెలుస్తోంది. కులాల ప్రాతిపదికగా జనాభా లెక్కలను సేకరించడం సాధ్యం కాదని కేంద్ర ప్రభుత్వం ఎప్పుడో సుప్రీం కోర్టు ముందు చేతులెత్తేసింది. అప్పటినుంచి ఈ సమస్య కొన్నేళ్లపాటు వాయిదా పడుతోంది. 1881 నుంచి దేశంలో ప్రతి పది సంవత్సరాలకు ఓసారి జనాభా లెక్కలను సేకరించడం పరిపాటిగా వస్తోంది. 1931 జనాభా లెక్కలకు ముందు మహాత్మాగాంధీ జనాభా లెక్కలు దేశానికి ఎంత ముఖ్యమో ఆయన గుర్తు చేశారు. మన ఆరోగ్యాన్ని అంచనా వేయడానికి మనకు కాలానుగుణంగా వైద్య పరీక్షలు ఎంత అవసరమో జనాభా లెక్కలు కూడా అంతే అవసరంగా గాంధీజీ ఉదహరించడం ఇక్కడ గమనించాలి. అయితే కులాల వారీ జనాభా లెక్కలు మాత్రం బ్రిటిష్ వారి పాలనలోనే దేశం లో 1933లో చివరిసారి జరిగింది. అప్పటి నుంచి ఆగిపోయిన ఈ ప్రక్రియను తిరిగి చేపట్టాలన్న డిమాండ్ చిరకాలంగా వెనుకబడిన తరగతుల నుంచి వస్తోంది. 1933 నాటి కులాల వారీ సేకరణ ఆధారంగానే ఒబిసిలు దేశ జనాభాలో 36 శాతం మాత్రమే ఉంటారని ఒక వర్గం, 60 నుంచి 70 శాతం వరకు ఉంటారని మరోవర్గం ఎవరికి తోచిన విధంగా వారు వాదన లేవదీయడమే తప్ప కచ్చితమైన వివరాలు ఎవరూ చెప్పలేకపోతున్నారు. అయితే దేశ జనాభాలో వెనుకబడిన తరగతులు అధిక సంఖ్యలోనే ఉంటారని ఎక్కువ శాతం మంది అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తమకు కేవలం 27 శాతం మాత్రమే రిజర్వేషన్ కల్పించడం న్యాయం కాదని వెనుకబడిన తరగతుల ఆవేదన అరణ్య రోదనగా ఉంటోంది. విపి సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు 1990లో ఒబిసిలకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 27% కోటా కల్పించారు. అప్పటినుంచి తమ జనసంఖ్య ఎంతో తేల్చి ఆ మేరకు రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్ ఆ వర్గాలనుంచి బయలుదేరింది. 2001లోను, 2011లోను జనాభా లెక్కలతోపాటు కులాల వారీ లెక్కలు సేకరించాలన్న ఆలోచన అప్పటి ప్రభుత్వాలు పట్టించుకోలేదు. అయితే యుపిఎ ప్రభుత్వం 2011 జనాభా లెక్కల సేకరణలో వేర్వేరుగా సామాజిక, ఆర్థిక కులగణన పేరుతో కొంత సమాచారాన్ని సేకరించింది. ఈ సమాచారం తమకు అందజేస్తే జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితుల చట్టం కింద ఒబిసిలకు 27% రిజర్వేషన్లు అమలు చేయడానికి వీలవుతుందని 2021లో మహారాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని అభ్యర్థించింది. ఆ మేరకు సుప్రీం కోర్టులో కూడా వ్యాజ్యాన్ని దాఖలు చేసింది. అయినా కేంద్రం చలించలేదు. ఆ సమాచారం తప్పుల తడకగా ఉందని, దానివల్ల ఎలాంటి ప్రయోజనం కలగదని కేంద్రం సాకులు చెప్పి తప్పించుకుంది. 2021 జనాభా లెక్కల సేకరణలో భాగంగా కులాల వారీ లెక్కలు సేకరించడం సాధ్యం కాదని కేంద్రం సుప్రీం కోర్టుకు స్పష్టం చేసింది. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కూడా కుల ప్రాతిపదికన జనగణన చేపట్టాలని నాలుగేళ్ల క్రితం ప్రధాని మోడీకి విజ్ఞప్తి చేసినా ఫలించలేదు. ప్రతి పదేళ్లకు ఓసారి చేపట్టే జనాభా లెక్కల సేకరణలో ఎస్‌సి, ఎస్‌టిల జనగణన సాధ్యమవుతున్నప్పుడు ఇతర వెనుకబడిన తరగతుల వివరాలు సేకరించడం ఎందుకు కష్టమవుతుందని కాంగ్రెస్‌తో సహా విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. మండల్ కమిషన్ నివేదిక ఆధారంగా గతంలో విపి సింగ్ ప్రభుత్వం ఒబిసిలకు రిజర్వేషన్ కల్పించినప్పుడు దానికి వ్యతిరేకంగా ఆర్ఎస్ఎస్ నేతృత్వంలోనే హింసాత్మక ఆందోళనలు చెలరేగడం మరిచిపోలేని వాస్తవం. కులాల గణన పేరు చెబితే కాషాయ నాథులకు కంపరం పుట్టుకొస్తోంది. దీనికి కారణం కులాల శాతాలు బయటపడితే అగ్రవర్ణాలకు దూరం కావలసి వస్తుందని వారి భయం. బిజెపి మొదటి నుంచి హిందుత్వ భావజాలంతో అగ్రవర్ణాలను అక్కునచేర్చుకుని వారిని ఓటు బ్యాంకుగా కొల్లగొడుతోంది. జనాభాలో ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసిలు, మైనారిటీలు దాదాపు 80% వరకు ఉన్నారు. వీరంతా పేదరికంలోనే మగ్గుతున్నారు. మిగిలిన 20% అగ్రవర్ణాలు. అగ్రవర్ణాలదే అన్నిటిలో పైచేయిగా ఉంటోంది. దేశ సంపద అంతా అగ్రవర్ణాల అనుభవంలోనే ఉందన్న వాస్తవం గణాంకాలతో బయటపడితే తమ ఉనికికే ముప్పు తప్పదన్న పిరికితనం కమలనాథులను వెంటాడుతోంది. ఈ నేపథ్యంలో బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కులాల గణనకు ముందుకు రాకుండా ఏవో సాకులతో విపరీత కాలయాపన చేస్తోందన్న విమర్శలు కాంగ్రెస్ తదితర విపక్షాల నుంచి వస్తున్నాయి. అంతేకాదు ఈ సంవత్సరం బడ్జెట్‌లో జనాభా గణన కోసం రూ. 575 కోట్లు మాత్రమే కేటాయించడం బట్టి చూస్తే కేంద్ర ప్రభుత్వానికి కులాల వారీ జనాభా లెక్కల సేకరణ బొత్తిగా ఇష్టం లేదనిపిస్తోందని రాజ్యసభలో విపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యల్లో యదార్థం లేకపోలేదు.

# సమిష్టి డిమాండ్ తగ్గిపోతోంది



సాధారణంగా సమష్టి డిమాండ్ (మొత్తం డిమాండ్) అంటే ఒక నిర్దిష్ట ధర వద్ద, ఒక నిర్దిష్ట కాలంలో వస్తువులు, సేవలకు మార్పిడి చేయబడిన మొత్తం ద్రవ్యంగా వ్యక్తీకరించబడుతుంది. మొత్తం డిమాండ్‌ను సాధారణంగా వినియోగం, పెట్టుబడి, ప్రభుత్వ వ్యయం, నికర ఎగుమతులు వంటి నాలుగు వనరుల మొత్తంగా వర్ణిస్తారు. ప్రపంచ సమష్టి డిమాండ్ తగ్గడానికి దోహదపడే ప్రధాన అంశాలుగా పెరుగుతున్న ద్రవ్యోల్బణం, జీవన వ్యయం వంటి వి ఉన్నాయి. ప్రపంచ ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, జీవన వ్యయ సంక్షోభం, ఇంధన ధరలు, వడ్డీ రేటు పెంపుదల, ప్రపంచ పరపతి కఠినత్వం, కొవిడ్ మహమ్మారి పరిణామాలు, లాజిస్టిక్స్ సవాళ్లు, ముడి పదార్థాల కొరత, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, రష్యా- ఉక్రెయిన్ యుద్ధం, వాణిజ్య అనిశ్చితి మొదలైనవి మొత్తం డిమాండ్ తగ్గడానికి కారణమవుతున్నాయి. సమష్టి డిమాండ్ తగ్గడం వల్ల వాస్తవ స్థూల దేశీయోత్పత్తి, ఆర్థిక ఉత్పత్తి తగ్గే అవకాశం ఉంది. అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) ప్రకారం 2025, 2026 సంవత్సరాల్లో ప్రపంచ వృద్ధి 3.3 శాతంగా అంచనా వేయబడింది, ఇది చారిత్రక (2000-19) సగటు 3.7 శాతం కంటే తక్కువ. అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో మందగమనం ప్రపంచ డిమాండ్ బలహీనపడటానికి దోహదం చేస్తుంది. అమెరికా, యూరోపియన్ దేశాల నుండి చైనా, భారతదేశం, బ్రెజిల్ వరకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలు ద్రవ్యోల్బణం, వడ్డీరేటు పెంపుదల, ప్రపంచ సరఫరా గొలుసు అంతరాయాలు, భౌగోళిక రాజకీయ అనిశ్చితుల మిశ్రమం కారణంగా తగ్గుతున్న సమష్టి డిమాండ్ సమస్యను ఎదుర్కొంటున్నాయి. అనేక ఇతర ఆర్థిక వ్యవస్థల మాదిరిగానే భారతదేశం కూడా తగ్గుతున్న మొత్తం డిమాండ్ ద్వారా గణనీయంగా ప్రభావితమవుతుంది. భారతదేశంలోమొత్తం డిమాండ్‌లో తగ్గుదల ప్రధానంగా తగ్గిన వినియోగం, తగ్గిన పెట్టుబడి, తగ్గుతున్న ప్రభుత్వ వ్యయం, బలహీనమైన నికర ఎగుమతుల నుండి వస్తుంది. ఏదేశమైనా దేశీయ వినియోగంపై ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. ఇది దాని స్థూల దేశీయోత్పత్తిలో గణనీయమైన భాగాన్ని కలిగి ఉంటుంది. అందువల్ల, డిమాండ్‌లో ఏదైనా మందగమనం ఆర్థిక వ్యవస్థలోని అన్ని రంగాలలో భిన్న పరిణామాలను కలిగిస్తుంది. ఆర్థిక మాంద్యం, పేదరికం, అసమానత, రాజకీయ అస్థిరత, ముఖ్యంగా బ్యాంకింగ్ రంగంపై ప్రభావం, నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎలు) వంటి విస్తృత ఆర్థిక పరిణామాల కారణంగా భారతదేశం తగ్గుతున్న మొత్తం డిమాండ్ ద్వారా తీవ్రంగా ప్రభావితమవుతుంది. ఈ ప్రభావాలు ఉపాధి నుండి వ్యాపార పెట్టుబడి, ఎగుమతులు, ఆర్థిక ఆరోగ్యం వరకు వివిధ రంగాలలో అలలు రేపుతాయి. భారతదేశంలో మొత్తం డిమాండ్‌ను ప్రభావితం చేసే కీలక అంశాలు చూసినపుడు ద్రవ్యోల్బణ ఒత్తిడి ఫిబ్రవరి 2025లో 3.6%. ఇది కొనుగోలు శక్తిని తగ్గిస్తుంది, వినియోగాన్ని ప్రభావితం చేస్తుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ద్రవ్యోల్బణ ఒత్తిళ్లకు ప్రతిస్పందనగా వడ్డీ రేట్లను పెంచింది, ఇది ప్రైవేట్ పెట్టుబడి, వినియోగాన్ని తగ్గించవచ్చు, ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో అమెరికా, చైనా మందగమనం, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, కోవిడ్ మహమ్మారి వంటి ప్రపంచ అంశాలు భారతదేశ ఎగుమతులు, పెట్టుబడి రాకపోకలు ద్రవ్యోల్బణంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయి. ప్రభుత్వ సంస్కరణలు వస్తువులు, సేవల పన్ను (జిఎస్‌టి), మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ వంటి నిర్మాణాత్మక సంస్కరణలు దేశీయ తయారీ, పెట్టుబడి ఎగుమతులను పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. అయితే, వాటి పూర్తి ప్రభావాలు కార్యరూపం దాల్చడానికి సమయం పట్టవచ్చు. డిసెంబర్ 2024లో, భారత దేశంలో ప్రైవేట్ వినియోగం స్థూల దేశీయోత్పత్తిలో 64.8% వాటాను కలిగి ఉంది. కొవిడ్ మహమ్మారి తర్వాత గ్రామీణ భారతదేశం గణనీయమైన కోలుకుంది. అయినప్పటికీ పట్టణ ప్రాంతాలు ఇప్పటికీ మొత్తం వినియోగంలో ఎక్కువ వాటాను కలిగి ఉన్నాయి. అయితే, వ్యవసాయ ఇబ్బందులు, ఆదాయ అసమానత ఇతర నిర్మాణాత్మక సవాళ్ల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో వినియోగ వృద్ధి కొద్దిగా నెమ్మదిగా ఉంది. భారతదేశ రిటైల్ రంగం దేశ స్థూల దేశీయోత్పత్తికి దాదాపు 10% దోహదపడుతుంది. వచ్చే దశాబ్దంలో దాదాపు 9- 10% కాంపౌండ్ వార్షిక వృద్ధి రేటు (సిఎజిఆర్) వద్ద వృద్ధి చెందుతుందని అంచనా వేయబడింది, 2032 నాటికి దాదాపు 2 ట్రిలియన్ల విలువను చేరుకుంటుంది. భారతదేశ వినియోగదారుల విశ్వాసం హెచ్చుతగ్గులకు లోనవుతోంది. ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, అధిక ఇంధన ధరలు ఉపాధి ఆందోళనల కారణంగా 2024లో వినియోగదారుల ఆశావాదం తగ్గినట్లు నీల్సన్ ఐక్యూ వినియోగదారుల విశ్వాస సూచిక చూపించింది.సాంకేతికత, ఇ-కామర్స్, తయారీ వంటి రంగాలలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ప్రవాహాలు బలంగా ఉన్నాయి. 2024లో, ఏప్రిల్- డిసెంబర్ కాలంలో భారతదేశ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డిఐ) 27% పెరిగాయి. అయితే, అధిక నిష్క్రమణల కారణంగా నికర ఎఫ్‌డిఐ తగ్గింది. 2024 -25 ఆర్థిక సంవత్సరంలో, భారతదేశ ప్రభుత్వ వ్యయం 48.21 లక్షల కోట్లుగా అంచనా వేయబడింది, ఇది స్థూల దేశీయోత్పత్తి లో 19.4%.ఈ భాగాలలో ఏదైనా తగ్గుదల సమిష్టి డిమాండ్ తగ్గడానికి దారితీస్తుంది. మెరుగుపరచడానికి చర్యలు ఒక దేశం కేంద్రబ్యాంకు నియంత్రణలో ఉన్న ద్రవ్యవిధానం, రుణ వ్యయాలు, పెట్టుబడి, వినియోగదారుల ఖర్చులను ప్రభావితం చేయడం ద్వారా మొత్తం డిమాండ్‌ను నేరుగా ప్రభావితం చేస్తుంది. ఉదాహరణకు అమెరికాలోని ఫెడరల్ రిజర్వ్, యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ (ఇసిబి) ఆర్థిక వ్యవస్థను ఉత్తేజపరిచేందుకు వారి బెంచ్‌మార్క్ వడ్డీ రేట్లను తగ్గించవచ్చు. యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ జపాన్ గతంలో ప్రతికూల వడ్డీ రేట్లతో ప్రయోగాలు చేశాయి. ఆర్థిక వ్యవస్థలో డిమాండ్‌ను ప్రత్యక్షంగా ప్రభావితం చేయడానికి ప్రభుత్వాలు ఆర్థిక విధానాన్ని ఉపయోగించవచ్చు. చైనా బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్, 2021 అమెరికా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బిల్లు వంటి పెద్ద-స్థాయి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు మొత్తం డిమాండ్‌ను పెంచే లక్ష్యంతో ఆర్థిక ఉద్దీపన ప్రకటించాయి. కోవిడ్ మహమ్మారి సమయంలో అమెరికా నిరుద్యోగ బీమా ప్రయోజనాలు, అలాగే స్పెయిన్, ఫిన్లాండ్ వంటి దేశాలలో యూనివర్సల్ బేసిక్ ఇన్‌కమ్ (యుబిఐ) చర్చలు ఇందుకు ఉదాహరణలు. ఇటీవల, చైనా భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, మొత్తం డిమాండ్‌ను పెంచడానికి మౌలిక సదుపాయాలను ఉపయోగించుకోవడానికి ఒక ఉదాహరణ.

# నీటి విలాపం



'నీటి పేరు వింటేనే నిలువునా తడిసిపోతాం/ నీరంటేనే జలజలలాడిపోతాం/ నీటితనంలో ప్రాణులం/ నిత్యజీవన తేజో విరాజితులమౌతాం' అంటారు ప్రొ.ఎన్.గోపి. కాల్వలై, వాగులై, వంకలై, నదులై, సముద్రాలై భూమిని జలచర్మధారిణిగా మార్చేసింది నీరు. కూర్చుని తింటే కొండలైనా తరిగిపోతాయంటారు పెద్దలు. వాడుకోవడమే తప్ప చుక్క నీటిని కూడా పొదుపు చేయలేని మనం తోడుతూపోతే భూగర్భం మొత్తం ఖాళీ అయిపోతుంది. భూమిపై లభ్యమయ్యే మొత్తం నీటిలో 97 శాతానికి పైగా సముద్ర జలం. ఇది భూప్రాణులకు ప్రత్యక్షంగా ఉపయోగపడేది కాదు. మరో రెండు శాతానికి పైగా మంచురూపంలో వుంది. ఇక మిగిలిన ఒక శాతంగా తక్కువగా వున్న మంచినీరు మాత్రమే ప్రాణులకు పనికొచ్చేది. సకల జీవరాసులకు ప్రాణాధారమైన నీరు గాలితో పాటు భూమిపై అత్యంత విస్తారంగా లభించే సహజ వనరు. ఇప్పుడా మంచినీటికి పెద్ద ముప్పు ఏర్పడింది. పెరుగుతున్న జనాభా, పర్యావరణ కాలుష్యంతో మంచినీటికి గడ్డుకాలం ఏర్పడింది. కార్పొరేట్ సంస్థలు ఈ పరిస్థితిని ఉపయోగించుకొని, నీటిని సరుకుగా మార్చేశాయి. ప్రాణాధారమైన నీటిని ప్రైవేట్‌పరం చేసే ప్రక్రియ 1990లలో మొదలైనా అదిప్పుడు వేగంగా ప్రపంచమంతా పాకుతోంది. తాగునీటికి, సాగునీటికి తీవ్ర ఎద్దడి ఏర్పడుతోంది. గుక్కెడు నీళ్లు దొరక్క గొంతెండిపోయే పల్లెలు, దాహం తీర్చుకోడానికి డబ్బాలు, బిందెలు పట్టుకుని చెలమలు, బావుల వెంట పరుగులెత్తే జనాలు%ొ% సాగునీటి కోసం అష్టకష్టాలు పడే రైతులు వికసిత్ భారత్‌లో నిత్యం పత్రికల్లో కనిపించే వాస్తవిక దృశ్యాలు. వేసవి ప్రారంభంలోనే రాష్ట్రంలో నీటి సంక్షోభం మొదలైంది. అనేక జిల్లాలు తీవ్రమైన నీటి కొరతను ఎదుర్కొంటున్నాయి. అవసరానికి మించిన నీటి వినియోగంతో భూగర్భజలాలు అడుగంటుతున్నాయి. 'రాష్ట్రంలో 2,617 గ్రామాల్లో భూగర్భ జలాలు తక్కువగా వున్నాయని, వీటిలో దాదాపు 300 గ్రామాల్లో నీటిని ప్రమాదభరితంగా తోడేస్తున్నారని' ఇటీవల కేంద్ర భూగర్భ జలవనరుల శాఖ నిర్వహించిన అధ్యయనం వెల్లడించింది. కాగా, రాష్ట్రంలోని 679 మండలాల్లో 332 మండలాలు నీటికొరతను ఎదుర్కొంటున్నాయి రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసింది. ఈ మండలాల పరిధిలోని 3,549 నివాస ప్రాంతాల్లోని ప్రజలు తీవ్ర నీటి ఎద్దడి ఎదుర్కొంటారనీ ప్రభుత్వం తేల్చింది. అయితే, నీటి ఎద్దడి నుంచి ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు అవసరమైన యాక్షన్ ప్లాన్ ఇప్పటివరకూ పూర్తికాలేదు. 'నీటికొరత ప్రపంచవ్యాప్తంగా ఆందోళన కలిగించే అంశం. కానీ, భారత్ వంటి దేశాల్లో లక్షలాది మందిని ప్రభావితం చేసే రోజువారీ సంక్షోభం' అంటారు మాజీ ఐరాస ప్రధాన కార్యదర్శి బాన్ కీ మూన్. నీటికి మీటర్లు పెట్టి కొలిచే పిదపకాలం దాపురించింది. ఒకప్పుడు చెరువులు, వాగులు, వంకల్లో నీళ్లు వాడుకునేవారు. ఇప్పుడివేవీ కనిపించవు. పశువులు తాగడానికి కూడా చెరువుల్లో నీళ్లు లేవు. కొన్నిచోట్ల చెరువులే మాయమైపోయాయి. నీటిని సంరక్షించుకోకపోతే మనిషి మనుగడకే ముప్పు. ఇది ఒక్క భారత్‌కే పరిమితమైన సమస్య కాదు. 2050 నాటికి ప్రపంచంలో చాలా భాగం తీవ్రమైన నీటి సంక్షోభాన్ని ఎదుర్కోనుందని వరల్డ్ రిసోర్సెస్ ఇన్‌స్టిట్యూట్ అధ్యయనం చెబుతోంది. నీతి అయోగ్ నివేదిక ప్రకారం 2030 నాటికి 40 శాతం మంది భారతీయులకు తాగునీరు అందుబాటులో వుండదు. 'జ్ఞానం వికసించిన జలతీరాల్లో/ వాణిజ్యం పడగవిప్పింది/ మితిమీరిన వాణిజ్యదాహం/ నీటి ప్రాణాన్ని బలిగొంటున్నది' అంటారు ఎన్.గోపి 'జలగీతం'లో. నీటివ్యాపారం



మూడుపువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతోంది. బడా కంపెనీలు లాభాలార్జిస్తుండగా, ప్రజలకు, పర్యావరణానికి తీవ్రనష్టం కలుగుతోంది. ప్రజలకు తాగు, సాగు నీటిని అందించాల్సిన ప్రభుత్వాలు.. అందుకవసరమైన చర్యలు తీసుకోకపోగా, భూగర్భ జలాలను తోడేస్తున్న కార్పొరేట్ కంపెనీల కొమ్ముకాస్తున్నాయి. వేసవి వచ్చిన తర్వాత చర్యలు తీసుకోవడం కాక భూగర్భ జలాలను సంరక్షించడం, నీటిని పొదుపు చేయడం వంటి తక్షణావసరాన్ని ప్రభుత్వాలు గుర్తించాలి. చెరువులు, వాగులు, వంకలు, నదులు, సముద్రాల వంటి సహజవనరులను పరిరక్షించుకోవాలి. నీటి విలాపాన్ని నివారించాలి.

